ప్రజాశక్తి

గురువారం 4 జులై 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల





కడుపు మండి.. కిడ్నాప్ చేశారు..

- బకాయిలు చెల్లించకపోవడంతో వ్యాపారిపై మిర్చి రైతుల దాడి
- అనంతరం అపహరణ.!

ప్రజాశక్తి-మార్కాపురం

రైతులకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వకపోవడంతో కడుపు మండిన రైతులు మిర్చి వ్యాపారిని కిడ్నాప్ చేసిన ఘటన మార్కాపురం మండలం బిరుదుల నరవ గ్రామంలో బుధవారం జరిగింది. మార్కాపురం మండలం బిరుదుల నరవ గ్రామానికి చెందిన రావి వెంకటరెడ్డి గుంటూరులో మిర్చి యార్డులో కమిషన్ ఏజెంట్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. ఈ ప్రాంత రైతులతో ఏర్పడిన పరిచయంతో ఎక్కువ మంది రైతులు వెంకటరెడ్డి ఆశ్రయించేవారు. మిర్చి అమ్మగా వచ్చిన పైకాన్ని మాత్రం తర్వాత ఇస్తానంటూ దాటవేసేవాడు. మార్కాపురం, తర్లుపాడు మండలాల్లోని రైతులకు రూ.10 కోట్ల మేర బకాయిలు చెల్లించాల్సి ఉంది. మార్కాపురం మండలంలోని గొట్టిపడియ గ్రామ రైతులకు రూ.రెండు కోట్ల మేర బకాయిలు ఉన్నట్లు సమాచారం. చాలాకాలంగా బకాయిలు చెల్లించాలని రైతులు ఒత్తిడి చేసినా ఫలితం లేకపోయింది. గతంలోనూ ఇదే పంచాయితీ పోలీసుల వరకూ వచ్చిన రైతులకు మాత్రం న్యాయం జరగలేదు. పది మంది రైతులు మాత్రం తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమయ్యారు. బిరుదుల నరవలో మిర్చి వ్యాపారి వెంకటరెడ్డి ఉన్నట్లు సమాచారం తెలుసుకొని అక్కడికి చేరుకున్నారు. తమకు రావాల్సిన పైకం చెల్లించాల్సిందేనని ఒత్తిడి చేశారు. మాటామాటా పెరగడంతో వ్యాపారిపై దాడి జరిగింది. అడ్డుబోయిన కుటుంబ సభ్యులపైన దాడి జరిగింది. అనంతరం మిర్చి వ్యాపారిని మోటార్ సైకిల్‌పై కిడ్నాప్ చేసినట్లు తెలిసింది. ఎక్కడికి తీసుకెళ్లారనే విషయం మాత్రం ఇంకా తెలియరాలేదు. వ్యాపారి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు మార్కాపురం సిఐ ఆవుల వెంకటేశ్వర్లు, మార్కాపురం రూరల్ ఎస్సై వెంకటేశ్వరనాయక్ పోలీస్ బందాలతో గాలింపు చేపట్టారు.



వెంకటరెడ్డి (ఫైల్)

వెనక్కి వెళ్దామా..?

- ఓడిన నియోజకవర్గాల్లో ఇమడలేకపోతున్న వైసిపి నేతలు
- సొంత స్థానాలైతేనే మేలన్న యోచనలో ఓడిన అభ్యర్థులు
- ఎన్నికల్లో బెడిసికొట్టిన రాజకీయ బదిలీ ప్రయోగ ప్రక్రియ



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎన్నికల్లో ఓడిపోవడం ఒకటైతే.. ఇప్పుడు ఆ నియోజకవర్గాల్లో పార్టీని నడపడం కూడా వైసిపి మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలకు కష్టంగా మారింది. ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. మళ్లీ సొంత నియోజకవర్గాలకు వెళితే మంచిదనే అభిప్రాయంలో ఉన్నారు. అందుకు అధినేత జగన్ అంగీకరిస్తారా? లేదా? అన్నదీ సంశయనంగా మారింది. జిల్లాలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తప్ప అందరూ సొంత నియోజకవర్గాలు వదిలిపెట్టి ఇతర ప్రాంతాల్లో పోటీచేసిన సంగతి తెలిసిందే.. జిల్లాలోనే కాకుండా బయట జిల్లాల నుంచీ నేతలను బదిలీ చేసి ఇక్కడ పోటీ చేయించారు. ఓటమినే చవిచూడాల్సి వచ్చింది. రాజకీయ బదిలీ ప్రయోగ ప్రక్రియ బెడిసికొట్టింది. గెలిచిన రెండు స్థానాల్లో తప్ప అందరూ ప్రతికూల ఫలితాలను చూశారు. మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ వైపాలెం నుంచి కొండపిలో పోటీ చేసి భారీ ఓటమిని చవిచూశారు. వేమూరు నుంచి మరో మాజీ మంత్రి మేరుగ నాగార్జున సంతనూతలపాడులో పోటీ చేసి.. ఓడిపోయారు.

ఎన్నికల నాటికి మంత్రులుగా ఉన్న ఇద్దరూ బదిలీ ప్రక్రియకు బలయ్యారు. బలవంతంగానే ఇక్కడకు వచ్చి పోటీ చేయాల్సి వచ్చింది. వై.పాలెంలోనే మరోసారి అవకాశం కల్పించాలని ఆదిమూలపు సురేష్ అధినేత జగన్‌కు కోరినా అంగీకరించలేదు. కొండపిలోనే పోటీ చేయాలని ఆదేశించారు. కొండపి నియోజకవర్గానికి చెందిన తాటిపర్తి చంద్రశేఖర్‌ను వైపాలెంలో పోటీ చేయించారు. ఆయన స్వల్ప మెజార్టీతో గెలిచారు. ఇదే తరహాలో తాము గెలిచే అవకాశం ఉంటే దాన్ని కోల్పోయామని మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ ఆవేదన చెందాల్సిన పరిస్థితి వచ్చింది. మార్కాపురం, గిద్దలూరు స్థానాల్లోనూ ఆఖరు నిమిషంలో మార్పులు జరిగాయి. ఇద్దరూ పరాజయం పొందారు. మార్కాపురంలో అన్నా రాంబాబు, గిద్దలూరులో నాగార్జునారెడ్డి ఇద్దరికీ ఈ ప్రయోగం కలిసి రాలేదు. కనిగిరి నుంచి సిట్టింగ్‌గా ఉన్న బుర్రాను కందుకూరుకు మార్చగా ఆయనా అక్కడ ఓడిపోయారు. అద్దంకిలోనూ వైసిపి నుంచి హనిమిరెడ్డిని దించారు. పర్చూరులోనూ ఎన్నికలకు ముందు నియోజకవర్గానికి సంబంధం లేని బాలాజీని పోటీలో పెట్టారు. ఇలా అందరూ ఓడిపోయారు. ఎన్నికలకు ముందే బలవంతంగా పోయారు. అక్కడ నేతలతో సంబంధాలు వచ్చే లోపే ఎన్నికలు వచ్చేశాయి. ఫలితాలు తేలిపోయాయి. కళ్లు తెరిచే లోపే అంతా అయిపోయిందంటున్నారు. ఇప్పుడు లబోదిబోమంటున్నారు. అనవసరంగా స్థానాలు మారి కొంప మునిగిందని భావిస్తున్నారు. ఓడిపోయాక పోటీ చేసిన నియోజకవర్గాల్లోనూ కనిపించడం లేదు. చుట్టపుచూపుగా వచ్చి పోతున్నారు. ఆదిమూలపు

▶ 2లో

ప్రాణాలు తీస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్

3 నెలల్లో ముగ్గురు ఆత్మహత్య

3లో ▶



హాస్టల్‌ను పరిశీలిస్తున్న మంత్రి స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఉత్తమ బోధన అందించేందుకు చర్యలు

- ప్రభుత్వ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు
- బధిరులు, సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్స్ పరిశీలించిన మంత్రి స్వామి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలను మెరుగు పరిచి విద్యార్థులకు ఉత్తమ బోధన అందించేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమం, సచివాలయాలు, వాలంటీర్ల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపారు. బుధవారం ఆయన కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావుతో కలిసి స్థానిక భాగ్యనగర్‌లోని బధిరుల పాఠశాలను, సాంఘిక

▶ 2లో

నేడు విద్యాసంస్థల బంద్: ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

నీట్, యుజిసి సెట్‌లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని కోరుతూ గురువారం జరిగే దేశ వ్యాప్త విద్యా సంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ తెలిపారు. దేశవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్ఒ, ఎన్ఎస్‌యుఐ, ఏఎస్ఐఏ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమం జరుగుతుందన్నారు. బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో పోస్టర్లు, విడుదల చేసి, అన్ని విద్యాసంస్థలకు బంద్ నోటీసు అందజేశామన్నారు. వివిధ సంస్థల సంఘ నాయకులతో చర్చలు జరిపి విశాలమైన మద్దతును కూడ గట్టి ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మూడేళ్లుగా నత్తనడకనే..

- ముందుకు సాగని బాపట్ల వైద్య కళాశాల పనులు
- పునాదుల దశలోనే ఉన్న వైనం



నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా ఏర్పడి రెండేళ్లకు పైగా కాలం గడిచింది. ప్రజలకు వైద్యసేవలు అంతంత మాత్రంగానే అందుతున్నాయి. స్థానికంగా మెరుగైన వైద్యం లభించక ప్రజలు గుంటూరు, విజయవాడ వెళ్లాల్సి వస్తుంది. జిల్లాలో వైద్యసేవలు విస్తరింపజేస్తామని ప్రభుత్వాలు ఎంతగా చెబుతున్నా ఆచరణలో సేవలు అరకొరగానే ఉన్నాయి. రాష్ట్రంలోని ప్రతి పార్లమెంట్ కేంద్రంలో వైద్య కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుడుతూ గత వైసిపి ప్రభుత్వం జిల్లా కేంద్రమైన బాపట్లలో 500 పడకల ఆసుపత్రి, వైద్యకళాశాల భవనాల నిర్మాణాలకు రూ.550 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు పట్టణం నుంచి జమ్ములపాలెం వెళ్లే రోడ్డులో 55 ఎకరాలను కేటాయించారు. 2021 మేలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. వైద్య కళాశాల ఏర్పాటులో భాగంగా 500 పడకలతో బోధనాసుపత్రి, విద్యార్థులకు వసతిగృహ భవనాలు,

▶ 3లో

ఉత్తమ బోధన అందించేందుకు చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

సంక్షేమ శాఖ బాలికల హాస్టల్‌ను సందర్శించారు. అక్కడి పరిసరాలు, పరిస్థితిని, రికార్డులను, తాగునీటి సదుపాయం, వంట గదిని, టాయిలెట్స్‌ను పరిశీలించారు. బాలికల తో ప్రత్యేకంగా మాట్లాడి వారికి లభిస్తున్న సదుపాయాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ బధిరుల పాఠశాలలో విద్యార్థులు బాత్రూమ్‌కు వెళ్లినప్పుడు ఏదైనా అత్యవసర పరిస్థితి వస్తే తెలియజేసేలా ఒక ఎమర్జెన్సీ బెల్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. బాలికల హాస్టల్లో అదనపు టాయిలెట్స్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, హాస్టల్‌కు అవసరమైన నీటి వసతి కల్పిస్తామన్నారు. ఈ ప్రాంగణంలోని చిల్లచెట్లను తొలగించి డ్రైనేజి వ్యవస్థను సరిచేస్తామని, ప్రాంగణంలో విద్యుత్ సౌకర్యాన్ని మెరుగుపరుస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని ఎస్‌సి, ఎస్‌టి బిసి హాస్టళ్లలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. యువతకు నాణ్యమైన విద్యతో పాటు వారిలో నైపుణ్యాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. డిఎస్‌సికి సన్నద్ధమయ్యే అభ్యర్థులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కూడా ఇస్తామన్నారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఆదేశాల మేరకు బధిరుల పాఠశాలతో పాటు జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన విద్య, మంచి భోజనం అందించేలా పర్యవేక్షణ మరింత పెంచుతామని చెప్పారు. హాస్టళ్లను తరచూ తనిఖీ చేస్తామన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే విద్యార్థులు తన దష్టికి తీసుకువచ్చేలా ఫిర్యాదుల బాక్స్‌ను హాస్టల్‌లో ఏర్పాటు చేస్తామన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ బాలికల హాస్టల్ ప్రాంగణంలోని చిల్లచెట్లన్నింటినీ తొలగించాలని, మురుగునీరు పారేలా డ్రైనేజీ సదుపాయం కల్పించాలన్నారు. నీటి సమస్యని తొలిగించేలా అదనపు సంపు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడానన్నారు. పేద విద్యార్థులకు విద్యతోపాటు మెరుగైన వసతులు కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మంత్రి వెంట జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మా నాయక్, వికలాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన, ఒంగోలు ఆర్‌డిఒ సుబ్బారెడ్డి ఉన్నారు.

వెనక్కి వెళ్దామా.?

(మొదటిపేజీ తరువాయి)

సురేష్ ఒకటీ రెండు సార్లు వచ్చి మంత్రి డోలావీరాంజనేయస్వామిపై ఆరోపణలు చేశారు. ఆయన కూడా ప్రతిగా స్పందించి సమాధానం చెప్పారు. సంతనూతలపాడులో మేరుగ నాగార్జున కూడా కనిపించడం లేదు. పోటీ చేసిన స్థానాల్లో నివాసం కూడా ఉండటం లేదు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఫలితాల రోజునే హైదరాబాద్ వెళ్లారు. ఇంతవరకూ ఒంగోలు రాలేదు. అందరిలోనూ ఒకటే చర్చ. తిరిగి సొంత నియోజకవర్గాలకు వెళితేనే బాగుండనే అభిప్రాయంలో ఉన్నారు. అయితే వై.పాలెంలో ఎమ్మెల్యేగా చంద్రశేఖర్ గెలిచినందున మాజీ మంత్రికి ఈ నియోజకవర్గంలో మళ్లీ అడుగుపెట్టడం కూడా సమస్యగానే మారింది. మిగతా నేతలకు ఇబ్బంది లేదు. అధినేత జగన్ అంగీకరిస్తే వెళ్లాలనే ఆలోచనలోనే ఉన్నారు. వచ్చే ఎన్నికల నాటికి మళ్లీ పరిస్థితులను చక్కదిద్దుకునే సొంత స్థానాల నుంచే పోటీ చేయాలనే భావనలో ఉన్నారు.

ఇప్పటికిప్పుడు బయట పడకపోయినా అందరూ అదే ఆలోచనలో పడ్డారని సమాచారం. ఇక ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఫలితాల తర్వాత జిల్లాకే రాలేదు. ఆయన సొంత జిల్లాలోనే ఉన్నారు. ఆయన మళ్లీ ఇక్కడకు రావడం జరిగేలా కనిపించడం లేదు. రాకపోవచ్చనే చర్చ కూడా పార్టీలో జరుగుతోంది. ఆయన పరిస్థితి కూడా ఇదే.. ఎన్నికలకు ముందే జిల్లా నేతలు ఆయన అభ్యర్థిత్వంపై కినుక వహించారు. ముఖ్యంగా సీనియర్ నేత బాలినేని అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఆఖరుకు అధిష్టానం నిర్ణయానికి తలొగ్గక తప్పలేదు. ఏదేమైతేనేం ప్రయోగాలతో అందరం మునిగామని అంతర్మథనం చెందాల్సిన పరిస్థితి వచ్చింది.

డాక్యుమెంట్ పోయినది

బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, భట్టిప్రోలు గ్రామానికి చెందిన కొమరాబత్తిన వేణు S/o చిన్న వెంకటేశ్వర్లు అను నాకు భట్టిప్రోలు గ్రామంలో గల0.60 సెంట్ల భూమికి సంబంధించి నా పేరున భట్టిప్రోలు సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెం.173/2014రు ఒరిజినల్ దస్తావేజు 27-06-2024వ తేదీన భట్టిప్రోలు గ్రామం లోని నా ఇంటి నుండి జిరాక్సుల నిమిత్తం మెయిన్ రోడ్ లో గల షాపునకు వెళుతుండగా మార్గ మధ్యంలో నా ఒరిజినల్ దస్తావేజుల కవరు జారి పోయినది. వెతికినా దొరకలేదు. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్ కు పంపగలరు.

ఇట్లు
కొమరాబత్తిన వేణు,
భట్టిప్రోలు,
సెల్ : 9849488276.

దావా సమను

ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 23/2016

పేర్ల మోహనరావు వగైరా ....వాదులు

వర్సెస్

బిజపురి శాంత వగైరా .... ప్రతివాదులు

To

D38)

దాట్ల శ్రీహరి S/o శ్రీనివాసరాజు
డోర్ నెంబర్7-313, రామాలయం దగ్గర,
రాజుపాలెం గ్రామం, మార్టూరు మండలం,
ప్రకాశం జిల్లా. ప్రస్తుతం బాపట్ల జిల్లా

వాదులు మీ వగైరాలపై దావా షెడ్యూలు ఆస్తిని గురించి పర్మినెంట్ ఇంజక్షన్ పరిహారముల కొరకు దావా చేయగా మీ నోటీసు నిమిత్తం తేది : 12-07-2024 కి వాయిదా వేసి యున్నారు వాయిదా రోజున ఉదయం 10:30 కి పై కోర్టులో స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

వాయిదా తేది : 12-07-2024

ఒంగోలు

తేది : 03-07-2024 ఇట్లు

M. అజయ్ బాబు
G. రామమూర్తి
వై.మౌనిక
వాదుల తరపు అడ్వకేట్స్
రాజా పానగల్ రోడ్డు, ఒంగోలు

బహిరంగ ప్రకటన

మెస్సర్స్ క్రిష్ణసాయి గ్రానైట్స్, వారి సర్వే నంబరు: **104/P**, బూదవాడ గ్రామము, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా వారికి, హెక్టార్లు **1.392** బ్లాక్ గెలాక్సీ గ్రానైట్ మైన్‌కు ఎన్విరాన్‌మెంటు ఇంపాక్ట్ అస్సెస్‌మెంట్ అధారిటి **(SEIAA)** నుండి ఆర్డర్ నంబరు. **SEIAA/AP/PR/MIN/EC/03/2024/126/243.19&243.17**, తేది:**01-07-2024** ద్వారా అనుమతి లభించడమైనది, ఈ అనుమతి ప్రతులు పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ **(MoEF & CC)**, వెబ్‌సైట్ నందు లభించును.

M/s. క్రిష్ణసాయి గ్రానైట్స్
బూదవాడ గ్రామము, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా.

CHANGE OF NAME

I, NIDAMANURI SIVA PRASADA RAO (old name) S/o Narasimha Rao, Resident of D.No. 1/41, Vaviletipadu Village, Jarugumalli Mandal, Prakasam District, Andhra Pradesh, India., I Have changed my name as **NIDAMANURI SIVA PRASAD RAO (New Name)** S/o Narasimha Rao. Hereafter my name is known as **NIDAMANURI SIVA PRASAD RAO, S/o.Narasimha Rao.**

ఇంటి విక్రయ దస్తావేజు పోయినది

ప్రకాశం జిల్లా, గిద్దలూరు మండలం, గిద్దలూరు పట్టణానికి చెందిన డాక్యుమెంట్ నెంబర్ 780/2002 సర్వేనెంబర్ 309/2D1 గల ఇంటి విక్రయ దస్తావేజు 25-06-2024వ తేదీ గురువారం గిద్దలూరు పట్టణంలోని పెద్ద పోస్ట్ ఆఫీస్ రోడ్డులో జిరాక్స్ చేయించి ఇంటికి తిరిగివచ్చు సమయంలో ఒరిజినల్ విక్రయ దస్తావేజులు ఉన్న బ్యాగుపోయినది. ఎవరికైనా దొరికినచో ఈక్రింది చిరునామాకు తెలుపగలరు.

ఇట్లు
గుర్రాల సిద్దయ్య
తండ్రి నరసయ్య,
డోర్ నెం: 1-2-130
కోటగడ్డ వీధి,
గిద్దలూరు - 523357
సెల్ : 9381668837

మహారాజశ్రీ మార్కాపురం ఆరవ అదనపు జిల్లాజడ్జి గారి కోర్టులో

ఐ.ఎ.నెం: 571/2018

ఇన్

ఓ.ఎస్.నెం: 33/2015

షేక్ ఖాశింపీరా .... పిటీషనర్/వాది

వర్సెస్

షేక్ ఖాదర్‌సాహెబ్ చనిపోయినందున వారసులు (డి2 మరియు డి4 నుండి డి7)
షేక్ ఖాజా మహ్మద్ షరీఫ్ వగైరాలు ..రెస్పాండెంట్లు టు,
ఆర్5) షేక్ మహబూబ్ బాష, ప్రయివేట్ ఉద్యోగి
తండ్రి: ఖాదర్ సాహెబ్, పోలీస్ స్టేషన్ రోడ్డు
కొమరోలు గ్రామం, పోస్టు, మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని 1వ ప్రతివాది అయిన షేక్ ఖాదర్ సాహెబ్ చనిపోయినందున ఆయన వారసులైన ఆర్4 నుండి ఆర్ 7 వారిని దావాలో ప్రతివాదులుగా చేర్చు నిమిత్తం ఈ నెంబరు దావాలోని వాది మరియు ఇందులో పిటీషనరు ఎల్ఆర్ పిటీషన్ దాఖలు చేసి యున్నాడు. సదరు ఎల్ఆర్ పిటీషన్‌లోని 5వ రెస్పాండెంట్ కోర్టులో హాజరగు నిమిత్తం పై కోర్టు ద్వారా సదరు దావాను 10-07-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కనుక సదరు 6వ రెస్పాండెంట్ పై తేదీన అనగా 10-07-2024వ తేదీ ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో తాను స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల కోర్టు పై దావాలోని ఎల్ఆర్ పిటీషన్‌ను మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలుపడమైనది.

వాయిదా: 10-07-2024 ఇట్లు

మార్కాపురం **ఇమ్మడిశెట్టి నాగేశ్వరరావు**
పిటీషనర్ దావా పరం అడ్వకేట్
మార్కాపురం.

మహారాజశ్రీ గౌరవనీయులైన 1వ ఆదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో, ఒంగోలు.

MVOP 9/2020

చేబ్రోలు నాగేశ్వరరావు .... పిటిషనరు

మరియు

చేవూరి సాయి కౌటిల్యా రెడ్డి మరియు ఇద్దరు ... రెస్పాండెంట్స్

To

ఒకటవ రెస్పాండెంట్

చేవూరి సాయి కౌటిల్యా రెడ్డి, తండ్రి ప్రభాకరరెడ్డి,
వయస్సు 26 సంవత్సరాలు, హిందూ, మోటార్
సైకిల్ డ్రైవర్ నెం : AP27CC 6045,
గోపాలనగరం ఒంగోలు ప్రకాశం జిల్లా.

పై MVOP 9/20, దావాలో ఒకటవ ప్రతివాది అయి ఉన్నారు మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక తిప్పి పంపుచున్నారు. కావున కోర్టు వారు ఉత్తర్వులమేరకు మీకు వాయిదా తేదీ: 12-07-2024 వేసిఉన్నారు కావున ఆరోజు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టులో మీరు గాని మీ తరపు వకీలు ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలను తెలుపుకొనవలెను లేనియెడల మీ పరోక్షమున తీర్మానింపబడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
షేక్ హుజూతుల్లా @ బుజ్జి
పిటిషనరు తరపు అడ్వకేట్,
ఒంగోలు

CHANGE OF NAME

I YANNAM NEERAJA (Old name) **W/o L.V PURNA CHANDRA RAO** (Late), resident of NALLAREDDYPALEM Village, UPPALAPADU Post, PODILI Mandal, PRAKASAM district - 523 253,A.P. I have Changed my name as **SAGILI RAMAKOTAMMA** (New Name), C/o **VENKATESWARLU**, Hereafter my name is known as **SAGILI RAMAKOTAMMA** (New Name), C/o **VENKATESWARLU.**

నోటీసు

ఒంగోలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA No : 583/2022

ఇన్

OS No : 760/2019

G.జయలక్ష్మి .... పిటిషనరు

వర్సెస్

G.V.నరేంద్రబాబు(డైడ్) వగైరా ...రెస్పాండెంట్లు

To

R3) గుద్దేటి వెంకట శ్రావణి,
D/o వెంకట నరేంద్రబాబు,
R4) గుద్దేటి వెంకట త్రినాథ్,
S/o వెంకట నరేంద్రబాబు,
పై వారి ఇద్దరి నివాసము : వెంకటేశ్వర నగర్, ఫస్ట్ లైన్, ఒంగోలు.

యీ పిటిషనరు మిమ్ములను చనిపోయిన మీ తండ్రి గారికి వారసులుగా యీ దావాలో చేర్పించమని పిటిషన్‌ను దాఖలు చేయగా మీనోటీసు నిమిత్తం తే : 12-07-2024దీకి వాయిదా వేసినారు కావున వాయిదా రోజున ఉదయం 10:30 కి మీరు స్వయంగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయవలసినది లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియ జేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ 12-07-2024

ఇట్లు
G. రామమూర్తి
పిటిషనరు తరపున అడ్వకేట్
రాజాపానగల్ రోడ్డు, ఒంగోలు

గ్రామ పంచాయితీ కార్యాలయము - పామూరు

ఆర్.ఓ.సి.నెం : 1/2024 **టెండరు ప్రకటన** **తేది: 01-07-2014**

ప్రకాశం జిల్లా, పామూరు మండలం, పామూరు గ్రామ పంచాయితీ కార్యాలయము ఒక సంవత్సర కాలమునకు 01-07-2024 నుండి 30-06-2025 వరకు కాంట్రాక్టు పద్ధతి పై సిబ్బందిని సప్లై చేయుటకు గాను తేది: 07-07-2024 ఉదయం గం. 11-00 నుండి మధ్యానం 1-00 ల వరకు పంచాయితీ కార్యదర్శి గారి చేగాని లేదా వారి అనుమతి పొందిన వారిగాని సిల్డు టెండర్లు స్వీకరించబడును. రాబడిన టెండర్లను అదే రోజు అనగా 07-07-2024 మధ్యాహ్నం 3-30 లకు హాజరైన టెండరు దారులకు సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండర్లలో పాల్గొనువారు నిర్ణిత ధరావత్తును గ్రామ పంచాయితీ కార్యాలయములో చెల్లించి తగు రసీదు పొంది. టెండరు షెడ్యూలునకు జతపసచవలయును. ఇతర వివరములు గ్రామ పంచాయితీ కార్యాలయ పనివేళ యందు అడిగితెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరము	ధరావత్తు
1	2024-25 మొనకు పారిశుధ్య నిర్వహణకు 25 మంది డ్రైన్ క్లీనర్లు 25 మంది స్వీపర్లును మరియు శానిటరీ మేస్త్రీలను 03 మందిని సప్లై చేయుట	రూ.100/-లు
2	2024-25 సం.రమనకు వీధి దీపములు నిర్వహణకు 04 ఎలక్ట్రిఇర్లు పై చెయుట	రూ.100/-లు
3	2024-25 సం.తమునకు పి.డబ్ల్యు.యస్. నిర్వహణకు 02 టర్న్‌కాక్, టర్న్‌కాక్, మెంటినస్ -03 లను మరియు పి.డబ్ల్యు.యస్.మెంటినస్ 13 మంది సప్లై చేయుట.	రూ.100/-లు
4	2024 -25 మనకు ట్రాక్టర్ డ్రైవర్లు-04 మరియు పవర్ ఆటోడ్రైవర్లు-02 సప్లైచేయుట.	రూ.100/-లు
5	2024-25 సం.రమునకు పీ.హెచ్ సిబ్బంది దుస్తులు మరియు పాదరక్షలు కొబ్బరినూనె, సబ్బులు సప్లై చేయుట	
6	2024-25 సం.మునకు పి.డబ్ల్యు.యస్ స్కీములకు ఉపయోగించు మోటార్లు మరియు పనికిరాని ఇనుప సామాగ్రిని అమ్ముటకు టెండర్లు పిలుచుట గురించి	రూ.500/-లు
7	2024-25 తడి చెత్త - పొడి చెత్త వ్యర్థలకు టెండకు పిలుచుట గురుంచి	రూ.1000/-లు
8	2024-25 సం.రమునకు పి.హెచ్ సామానులు సప్లై చేయుట.	రూ.1000/-లు
9	2024-25 సం.రమునకు వీధి దీపముల విడి భాగములు సామానులు సప్లై చేయుట.	రూ.1000/-లు

షరతులు :

1.పై తెలిసిన పనులు చేయుటకు అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2.టెండర్లను ఏ కారణము తెలుపకనే వాయిదా వేయుటకుగాని, రద్దు పరుచుటకుగాన నిలుపుదల చేయుటకు గానీ పంచాయితీ కార్యదర్శి వారికీ పూర్ణ అధికారము కలదు.
3. గ్రామ పంచాయితీ అనుమతికి లోబడి మాత్రమే టెండర్ల బరాదు పరచబడును శ్రీయుత కలెక్టర్ (పం.వి) వారి ఉత్తర్వులకు లోబడి మాత్రమే. దనసరి వేతనము చెల్లించబడును.
4.పంచాయితీ నిధులు సమృద్ధిగా ఉన్నపుడు మాత్రమే బిల్లులు చెల్లించబడను.
5.బిల్లులు చెల్లించుటకు ఎలాంటి ఆలస్యము జరిగిన ఎలాంటి వడ్డీ చెల్లించబడవు.
6.ఏ న్యాయస్థానములో సవాలు చేయరాదు. అట్లు ఇష్టపడిన వారు మాత్రమే టెండర్‌లో పాల్గొనవలయును.
7.సకాలములో సిబ్బందిని సరఫరా చేయనివారి టెండరు రద్దుపరచి ధరావత్తును గ్రామ పంచాయితీ నిధులకు జమచేయటనను
8.ట్రాక్టరు డ్రైవర్లు పోస్టులకు టెండరు వేయువారు ఉన్న హెవీడ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉందనలేను
9.మహిళా కాంట్రాక్టు సిబ్బంది వయస్సు 45 సం.లకు లోబడి ఉండవలెను.
10.పురుషుల కాంట్రాక్టు సిబ్బంది వయస్సు 55 సం.లకు లోబడి ఉండవలెను.
11.పని సంతృప్తికరముగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారము గ్రామ పంచాయితీ కలదు

సం/-వి.బ్రహ్మానందరెడ్డి,
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ, పామూరు.

ప్రజాశక్తి

3

గురువారం 4 జులై 2024

ప్రాణాలు తీస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్

- ఆశకు పోయి.. అప్పుల పాలై..
- మూడు నెలల్లో ముగ్గురు వ్యక్తుల ఆత్మహత్య
- చోద్యం చూస్తున్న అధికారులు



రవి నాయక్ మృతదేహం (ఫైల్)

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగులు యువకుల ప్రాణాలను బలిగొంటున్నాయి. ఒక్క రోజులోనే లక్షలు సంపాదించాలన్న ఆశలో అప్పులు పాలై ఆత్మహత్యలకు పాల్పడున్నారు. ఇలాంటి ఘటనలు తరచూ ఎదో ఒక చోట చోటు చేసుకుంటూనే ఉన్నాయి. శింగరాయకొండ కేంద్రంగా బెట్టింగ్ రాయుళ్లు చెలరేగిపోతుంది. అమాయక యువతను టార్గెట్ చేస్తున్నారు. చిన్నపాటి ఉద్యోగులను సైతం వదలటం లేదు. ముందు ఆన్‌లైన్ బెట్టింగ్‌లో డబ్బులు ఆశ చూపించి. రంగంలోకి దించుతున్నారు. ఆ తర్వాత వారు అప్పులు చేసి చివరకు రైలు పట్టాలపై పడి ఆత్మహత్య చేసుకునే విధంగా చేస్తున్నారు. బెట్టింగ్ కారణంగా అప్పుల పాలై ఏప్రిల్, మే, జూన్ నెలలోనే ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు, ఓ కార్మికుడు శింగరాయకొండలో ఆత్మహత్య చేసుకున్నారు. గతంలో కొందరూ గుట్టచప్పుడు కాకుండా ఆత్మహత్య చేసుకున్న ఘటనలు ఉన్నాయి. ఈ ఘటనలపై పోలీసుల సమగ్రంగా విచారణ జరిపితే ఆసక్తికరమైన అంశాలన్నీ బయటపడే అవకాశాలు ఉన్నాయి. పోలీసులు మాత్రం కేసులు కట్టి వదిలేస్తున్నారు. శింగరాయకొండ లోనే ఇటీవల కాలంలో ముగ్గురు యువకులు ప్రాణాలు తీసుకున్నారు. గత ఏప్రిల్ 23న శింగరాయకొండ వ్యవసాయ శాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న గోపవరపు వెంకట భరత్ కుమార్ రెడ్డి (31) ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసుల ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. అంతే తప్ప భరత్ కుమార్ రెడ్డి ఆత్మహత్య వెనుక ఉన్న కారణాల గురించి అన్వేషించలేదు. వాస్తవానికి భరత్ కుమార్ రెడ్డికి ఇంట్లో ఎలాంటి ఇబ్బందులు లేవు. ఉద్యోగ పరంగానూ ఎలాంటి ఇబ్బందులు లేవు. క్రికెట్ బెట్టింగ్ రాయుళ్ల మాటలు నమ్మి ఆన్‌లైన్ బెట్టింగ్ నష్టపోయాడు. ఏమి చేయాలో పాలు పోక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జూన్ 19న శింగరాయకొండ రైల్వే స్టేషన్ పరిధిలోని పాకల గేటు సమీపంలో రైలు పట్టాలపై ఓ యువకుడి మృతదేహం లభ్యమైంది. రైల్వే పోలీసులు వెళ్లి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడి వద్ద లభించిన ఆధార్ కార్డు ఆధారంగా అతను మారుబోయిన గోపికష్ణ (27) పాకల గ్రామానికి చెందిన యువకుడిగా గుర్తించారు. ఆ యువకుడు పెయింట్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొందరు యువకులు అతనికి ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ అలవాటు చేశారు. బెటింగ్ కోసం అప్పులు చేసి అవి తీర్చలేక రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు అతని మిత్రుడు చెబుతున్నారు. ఈనెల 2న శానంపూడి సచివాలయం హెల్త్ అస్టిస్టెంట్‌గా పనిచేస్తున్న పల్నాడు జిల్లాకు చెందిన రమావత్ రవి నాయక్ (33) రైలు పట్టాలపై ఆత్మహత్య చేసుకున్నాడు. రవినాయక్ శానంపూడి లోనే నివాసం ఉంటున్నాడు. కొందరు స్నేహితుల ప్రోత్సహంతో క్రికెట్ బెట్టింగ్‌కు అలవాటు పడ్డాడు. తొలుత బెటింగ్ రాయుళ్ల ముందు ఆశ చూపారు. మరిన్ని డబ్బులు వస్తాయన్న ఆశతో అప్పులు చేశాడు. అందువల్లే ఈ పరిస్థితి వచ్చినట్లు కొందరు చెబుతున్నారు. రైలు పట్టాల వద్ద పడి ఉన్న మతదేహాన్ని చూస్తే రైల్వే పోలీసులకు సైతం అనుమానం కలిగింది. బైక్ మీద వెళ్లిన రవి నాయక్ ఒంటిపై చొక్కా లేదు. ఒంటినిండా గాయాలు ఉండటంతో అనుమానాలకు తాగిస్తుంది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రైల్వే కేసు నమోదు చేశారు. మతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక వస్తే గాని రవినాయక్‌ది ఆత్మహత్య..? లేక హత్య .. ? అనే విషయం తేలుతుంది. మృతులంతా వీళ్లంతా బెట్టింగ్ రాయుళ్ల మాయలో పడి డబ్బు అధికంగా సంపాదించాలన్న ఆశతో అప్పులు పాలై ఆత్మహత్య చేసున్నట్లు శింగరాయకొండ మొత్తం కోడై కూస్తోంది. ఇప్పటికైనా పోలీసులు స్పందించి బెట్టింగ్ రాయుళ్లపై నిఘా పెట్టి వారి ఆటను కట్టించాలని ప్రజలు కోరుతున్నారు.

హత్యకేసులో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి- రాచర్ల

రాచర్ల మండలం రామాపురం గ్రామంలో అన్నపురెడ్డి ఎల్లమందయ్య గారి చిన్న రంగారెడ్డిని హత్య చేసింది ఆయన భార్య రాజేశ్వరి, స్నేహితుడు ఇల్లూరి యోసోబేనని మార్కాపురం డిఎస్‌పి బాలసుందరరావు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన డిఎస్‌పి వివరాలు వెల్లడించారు. డిఎస్‌పి కథనం ప్రకారం...మృతుడు రంగారెడ్డి హత్యకు భార్యా భర్తల మధ్య ఆస్తి తగాదాలే కారణమని తెలిపారు. తనకు పొలం రాసి ఇవ్వలేదని చిన్న రంగారెడ్డి మూడో భార్య రాజేశ్వరి పథకం పన్నినట్లు తెలిపారు. అందులో భాగంగా రాజేశ్వరి, మృతుడి స్నేహితుడు ఏసోబు ద్వారా హత్య చేయించినట్లు తెలిపారు. గిద్దలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు వై. వీరసోమయ్య, దాసరి ప్రసాద్ ఆధ్వర్యంలో పర్యవేక్షణలో రాచర్ల ఎస్‌ఐ పి.సుబ్రహ్మణ్యం, హెడ్ కానిస్టేబుళ్లు కేశవరెడ్డి, సురేష్ హత్యను కేసు ఛేదించి నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. హత్య కేసును ఛేదించిన సిఐలు, ఎస్‌ఐ, పోలీస్ సిబ్బందిని ఈ సందర్భంగా డిఎస్‌పి బాల సుందరరావు అభినందించారు.

బైకు బోల్తా .. వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

బైకు అదుపు తప్పి బోల్తా కొట్టిన ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మరో వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని బోడే నాయక్ తాండా సమీపంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. దర్శి మండలంలోని బొట్లపాలెం గ్రామానికి చెందిన బండారు ఆంజనేయులు, పోలంరెడ్డి సురేష్‌రెడ్డి బైకు శ్రీశైలంకు బయలు దేరారు. బోడే నాయక్ తాండా వద్ద వచ్చే సరికి బైకు అదుపు తప్పింది, బోల్తా పడింది. దీంతో సురేష్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆంజనేయులుకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొన దర్యాప్తు చేస్తున్నారు.

భార్య పుట్టింటికి వెళ్లిందని భర్త ఆత్మహత్య

ప్రజాశక్తి- మేదరమెట్ల

భార్య పుట్టింటికి వెళ్లిందని మనస్తాపానికి గురైన భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన కోరిశపాడు మండల పరిధిలోని రావినూతల గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. రావినూతల గ్రామానికి చెందిన లోమోపర్తి బసవరాజు (47) ఆయన భార్యకు కుటుంబ కలహాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బసవరాజు భార్య పుట్టింటికి వెళ్లింది. దీంతో మనస్తాపానికి గురైన బసవరాజు పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ శివయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

అదుపు తప్పి కారు బోల్తా .. డ్రైవర్‌కు గాయాలు

ప్రజాశక్తి-త్రిపురాంతకం

కారు బోల్తా కొట్టిన ఘటనలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని రాజుపాలెం సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం..పల్నాడు జిల్లా మాచర్లకు చెందిన దూదేకుల సైదులు మండల పరిధిలోని వెల్లంపల్లిలో పెళ్లి చేసుకున్నాడు.ఆయన కారు డ్రైవర్ కావడంతో తన ఓనరు కారు తీసుకొని అత్తగారి ఇల్లు అయిన వెల్లంపల్లికి వచ్చాడు. అనంతరం మాచర్లకు తిరుగు ప్రయాణమయ్యాడు. ఈ క్రమంలో కారు రాజుపాలెం సమీపంలో డివైడర్‌ను ఢీకొంది. దీంతో కారు పైకి ఎరిగి డివైడర్ మధ్య ఇరుక్కుపోయింది. డీజీల్ ట్యాంకు పగిలి కారులో మంటలు వచ్చాయి. అదేసమయంలో అటు వెళ్తున్న నలుగురు యువకులు కారులోంచి డ్రైవర్‌ను బయటకు తీశారు. డ్రైవర్‌కు రెండు కాళ్ళు విరిగాయి. క్షతగాత్రుడిని ఆటోలో త్రిపురాంతకం వైద్యశాలకు తరలించారు. కారు పూర్తిగా దగ్ధమైంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మూడేళ్లుగా నత్తనడకనే..

(మొదటిపేజీ తరువాయి)

నర్సింగ్ కళాశాల భవనాలు, తరగతి గదులు, మెస్, క్యాంటీన్‌ల నిర్మాణాలు జరుపుతామన్నారు. 2023 డిసెంబరు నాటికి వైద్య కళాశాల, బోధనాసుపత్రి భవన నిర్మాణాలు పూర్తి చేసి 2025-26 విద్యాసంవత్సరం నుంచి బాపట్ల వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ తరగతులు ప్రారంభిస్తామని చెప్పారు. మూడేళ్ల గడిచినా నేటికి కూడా బాపట్ల వైద్య కళాశాల పనులు పునాది దశను మాత్రమే దాటాయి. ప్రధాన భవనం పనులు పునాదులు పూర్తయ్యి.. పిల్లర్ల దశలో ఉండి పోయాయి. గత ప్రభుత్వం ఎంత గొప్పగా చెప్పినా అందుకు అనుగుణంగా నిధులు విడుదల కాకపోవడంతో పనులు అరకొరగా సాగుతున్నాయి. బాపట్ల వైద్య కళాశాల పనులను మేఘా నిర్మాణ సంస్థ చేపట్టింది. భవనాల కోసం కేటాయించిన స్థలం లోతట్టు ప్రాంతంలో ఉన్న కారణంగా మెరక చేసేందుకు ఏడాది కాలం పట్టింది. నాబార్డు రుణం మంజూరయినా రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో పనులు మందగొడిగా సాగాయి. చేపట్టిన భవనాల్లో ఒక్కటి కూడా పూర్తయిన పరిస్థితి లేదు. గత ప్రభుత్వం ప్రకటించిన గడుపు కూడా ముగిసింది. ఈ లోపు రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. కొత్త ప్రభుత్వంలో వైద్య కళాశాల పనులపై సమీక్ష జరగాలి. నిధులు విడుదల కావాలి. బోధనాసుపత్రిని కనీసం రెండేళ్ళ నిర్వహిస్తే ఎంబిబిఎస్ సీట్ల కోసం నేషనల్ మెడికల్ కమిషన్‌కు దరఖాస్తు చేసుకునే వీలు కలుగు తుంది. కానీ భవనాల నిర్మాణాలు ఎప్పటికి పూర్తవు తాయో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో బాపట్ల వైద్య కళాశాల విషయమై జిల్లా మంత్రులు సమీక్ష జరిపి త్వరితంగా జిల్లా వైద్యశాల ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా ఎంబిబిఎస్ తరగతులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

అర్బన్ కాలనీలో చోరీ

కంభం రూరల్ : కంభం పట్టణంలోని అర్బన్ కాలనీలో చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి ఇంటోని బంగారు ఉంగరాలు రెండు, వెండి పట్టీలు అహరించారు. అందిన వివరాల ప్రకారం.. అర్బన్ కాలనీకి చెందిన షేక మొహమ్మద్ రఫీ జూన్ 1న కుటుంబంతో కలిసి ఢిల్లీకి వెళ్లాడు. బుధవారం ఇంటికి వచ్చాడు. ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటంలో లోనికి వెళ్లి చూశాడు. ఇంటో దాచిన రెండు బంగారు ఉంగరాలు, వెండి కనిపించలేదు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

డ్వాక్రా మహిళలు అభివృద్ధి చెందాలి : గఫార్

ప్రజాశక్తి -కనిగిరి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

మహిళా సంఘాలు ప్రభుత్వ పథకాలను సక్రమంగా వినియోగించుకుని అభివృద్ధి చెందాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా విభాగాన్ని అబ్దుల్ గఫార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మెప్మాలో పొదుపు సంఘాల సంఖ్య వాటి యొక్క పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మహిళలు అభివద్ధి కావాలంటే మహిళ పొదుపు సంఘాలు బలోపేతంగా ఉండాలన్నారు. మహిళా సంఘాలు, రిసోర్ఫ్ పర్సన్లు కూడా తమ యొక్క బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ పొదుపు సంఘాలకు అండగా ఉండాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని మహిళలు ఉపయోగించుకుని తమ కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఎం కె.రఘు, సిఇఒ సూరత్న దీప్తి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు

కొనసాగుతున్న గ్రావెల్ దందా

ప్రజాశక్తి-తర్లుపాడు

తర్లుపాడు మండలం మీర్జాపేట సచివాలయ పరిధిలో గ్రావెల్ దందా సాగుతోంది. గత ఐదు సంవత్సరాల నుంచి ఓ వైసిపి నాయకుడు గ్రావెల్ దందా సాగిస్తున్నాడు. ప్రస్తుతం ప్రభుత్వం మారినా ఆయన ఆగడాలకు హద్దు లేకుండా పోతుంది. ప్రభుత్వ భూములు,చెరువుతట్టు భూములు, కొండ పోరంబోకు భూముల నుంచి గ్రావెల్‌ను ట్రాక్టర్ల ద్వారా తరలించి లక్షలాది రూపాయలు దండుకుంటున్నాడు. అధికారులు కూడా ఆ నాయకుడికి సహరిస్తున్నట్లు విమర్శలున్నాయి. ప్రభుత్వం మారినప్పటికీ రెవెన్యూ అధికారులు వైసిపి నాయకుడి ఆగడాలను అడ్డుకోవడం లేదు. తాజాగా బుధవారం కారుమాను పల్లి చెరువు నుంచి మూడు భారీ క్రేన్లు, 30 ట్రాక్టర్ల ద్వారా గ్రావెల్ తరలించాడు. ఒక్కొక్క ట్రాక్టర్ మట్టిని రూ.400 రూపాయలకు విక్రయించుకుని సొమ్ము చేసు కుంటున్నాడు. ఓ కాంట్రాక్టర్‌కు పొలంలోని పెద్ద గుంతను పూడ్చేందుకు 5000 ట్రిప్పులు కాంట్రాక్టు తీసుకున్నట్లు సమాచారం.ఈ విషయం గురించి సంబంధిత రెవెన్యూ అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు. మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనాకు చరవాణి ద్వారా కొందరు ఫిర్యాదు చేశారు. సబ్ కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని తహశీల్దారు అబ్దుల్ హమీద్‌ను ఆదేశించారు. దీంతో విఆర్ఒ ప్రకాష్ రావు, తహశీల్దారు అబ్దుల్ హమీద్ ఘటనా స్థలానికి వెళ్లి గ్రావెల్ తరలిస్తున్న తవ్వుతున్న మూడు ప్రొక్లెయిన్ల స్వాధీనం చేసుకున్నారు.



చెరువు నుంచి మట్టి తరలిస్తున్న దృశ్యం


ఆర్థిక సాయం అందిస్తున్న స్వామి రామనందా సరస్వతి

చిన్నారి వైద్య ఖర్చులకు రామానందా ట్రస్ట్ చేయూత

రూ 1.26 లక్షల ఆర్థిక సాయం

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని పాపరాజుతోటకు చెందిన అచ్చుల శివశంకర్ కూతురు కీర్తి ఆడుకుంటూ భవనంపై నుండి పడి తలకు దెబ్బ తగలడంతో చీరాలలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ హాస్పటల్ తీసుకెళ్లి వైద్యం అందించారు. అ కారణంగా ఆమె మెదడు ఆపరేషన్ చేశారు. ఆపరేషన్‌కు సుమారు రూ.14లక్షలకుపైగా ఖర్చు అయినట్లు బాధితులు తెలిపారు. ప్రైవేటు కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న తనకు ఆర్థిక సోమత లేనందువల్ల ఆపరేషన్ అనంతరం వైద్య ఖర్చులు ఇంకను రూ.3లక్షలు విజయవాడ రెయిన్బో హాస్పిటల్‌కు చెల్లించవలసి ఉన్నది. అంత మొత్తం చెల్లించే స్తోమత లేకపోవడంతో ఆర్థిక సహాయం కోసం వాడరేవు శ్రీశ్రీశ్రీ రామానంద సరస్వతిని కోరారు. బాలిక వైద్యం, కుటుంబ ఆర్థిక పరిస్థితులు అర్థం చేసుకున్న స్వామి రామానంద సరస్వతి రు.1.26లక్షల ఆర్థిక సహాయాన్ని రామానంద ట్రస్ట్ ద్వారా అందజేసినట్లు ట్రస్టు మేనేజర్ నారాయణం సురేష్ తెలిపారు.


ఏల్చూరు కెజిబివి విద్యార్థినులకు పుస్తకాలు పంపిణీ

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - సంతమాగులూరు

కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాన్ని ప్రగతి పదంలో నడిపించాలని జిసిడిఓ ఎం చారులత సూచించారు. మండలంలోని ఏల్చూరులోని కెజిబివిని ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో 6, 7, 8, 9, 10వ తరగతులు చదువుతున్న విద్యార్థినులతో ఆమె మాట్లాడారు. మార్కులు ఎలా తెచ్చుకోవాలనే విషయంపై సలహాలు, సూచనలు ఇచ్చారు. 10వ తరగతి విద్యార్థులకు మోడల్ లెసన్స్ బోధించారు. హెూమ్ సిక్ పిల్లలతో మాట్లాడి వాళ్లకు ధైర్యం చెప్పారు. మంచి మార్కులు సాధించాలని ఉపాధ్యాయులకు, సిఆర్టిఎస్, పిజిటిఎస్‌లకు 2024-2025 విద్యా సంవత్సరంలో ఎలా ముందుకు పోవాలో సూచించారు. విద్యాలయం రికార్డులు, భోజనశాలను పరిశీలించారు. అనంతరం 6వ తరగతి విద్యార్థునులకు తెలుగు, ఇంగ్లీషు, లెక్కలు వర్క్ బుక్స్ పంపిణీ చేశారు. వాటిని ఎలా ఉపయోగించాలో తెలిపారు. కార్యక్రమంలో విద్యాలయం ఎస్ఓ శ్రీలక్ష్మి, ఎంఈఓ వి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ట్రస్ట్ ఉచిత విద్యకు ఎంపిక

ప్రజాశక్తి - కారంచేడు


విద్యార్థి రాజేష్

విజయవాడలోని చల్లాపల్లి పాఠశాల్లో ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్‌లో ఉచిత విద్య అభ్యసించేందుకు కారంచేడుకు చెందిన విద్యార్థి చెన్నుపాటి రాజేష్ ఎంపికైనట్లు పాఠశాల నుండి సమాచారం అందినట్లు విద్యార్థి తండ్రి కోటయ్య మంగళవారం తెలిపారు. 2024 - 25 విద్యా సంవత్సరానికి 7వ తరగతికి పూర్తి రెసిడెన్షియల్ ఉచిత విద్యను తన కుమారుడు రాజేష్ ఎంపిక కావడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

భూ యజమాని సంతకం నిబంధన తొలగించాలి

కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు

ప్రజాశక్తి - బాపట్ల

కౌలు రైతులకు గుర్తింపు కార్డు పొందేందుకు భూ యజమాని సంతకం నిబంధన తొలగించాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు అన్నారు. గ్రామ సభల ద్వారా సిసిఆర్ కార్డులు ఇవ్వాలని కోరుతూ నియోజకవర్గంలో కౌలు రైతులు, ప్రజా సంఘాల నాయకులతో కలసి బుధవారం ప్రచార సంతకాలు సేకరణ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం ఎపి కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కౌలు రైతులు యాత్ర జరుగుతున్నట్లు తెలిపారు. మండలంలోని ఉప్పరపాలెం, మూలపాలెం, జమ్ములపాలెం, చెరువు జమ్ములపాలెం, నరసాయపాలెం, కంకటపాలెం, అప్పికట్ల, ఈతేరు, చుండూరుపల్లి, మర్రిపూడి, పూండ్ల, గోపాపురం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ సిసిఆర్ కార్డుకు భూ యజమాని సంతకం నిబంధన తొలగించాలని అన్నారు. గ్రామ సభల ద్వారా సిసిఆర్ కార్డులు ఇవ్వాలని అన్నారు. కార్డు వచ్చిన ప్రతి ఒక్కరికి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకునేందుకు ఇప్పుడున్న సిసిఆర్ చట్టాన్ని రద్దుచేయాలని కోరారు. 2011 ఎల్ఇసి చట్టాన్ని తిరిగి అమలు చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 40లక్షల కౌలు రైతు కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కౌలు రైతు సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. మహెూద్యమంలో కౌలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. రాష్ట్రంలో కౌలు రైతుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని అన్నారు. 70శాతం భూమి కౌలు రైతులే సాగు చేస్తున్నారని అన్నారు. కౌలు వ్యవసాయం లాభదాయకంగా లేకపోయినా దళిత, వెనుక బడిన తరగతుల కౌలు రైతులు, ఇతర ఇతర సామాజిక వర్గాల భూమిలేని పేదలు కౌలుకు సిద్ధం అవుతున్నారని అన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, పెట్రోల్, డీజిల్, దుక్కి, దమ్ము, ట్రాక్టర్, కోత, పోత మిషన్ కిరాయిలు విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు. అధిక, అకాల వర్షాలు, తుఫాన్లు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే చేతికొచ్చిన పంట నోటికి అందకుండా పోతుందన్నారు. మరోవైపు ప్రభుత్వం పంట, కాలువలు మరమ్మత్తులు చేయించడంలేదని అన్నారు. కౌలు వ్యవసాయం గిట్టుబాటు కాక, పెట్టుబడికి ప్రభుత్వ బ్యాంకుల్లో అప్పులు ఇవ్వక, అధిక వడ్డీలకు అప్పులపాలై కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. భూములు ఉన్న రైతులే గిట్టుబాటు కాక వ్యవసాయాన్ని వదిలి వేస్తుంటే కౌలు రైతులే ప్రజలందరికీ ఆహారాన్ని అందించే బాధ్యత తమ భుజానిత్తుకుంటున్నారని అన్నారు. రైతాంగం అనేక పోరాటాలు చేసి 2011లో ఎల్ఈసి చట్టాన్ని సాధించుకుంటే 2019లో అధికారానికి వచ్చిన వైసిపి ఆ కౌలు చట్టాలను రద్దుచేసి కార్డుకు యజమాని సంతకం తప్పనిసరి చేసి కొత్త చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. దీనితో భూమి యజమానులు సంతకం చేయడానికి ముందుకు రాని కారణంగా కౌలు కార్డుల మంజూరు సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని తెలిపారు. ప్రభుత్వం తమ టార్గెట్ పూర్తి చేసినట్లు ప్రతి ఏటా అధికారులు చేతులు దులుపు కుంటున్నారని అన్నారని ఆరోపించారు. గ్రామాల పర్యటనలో ప్రజా సంఘాల జిల్లా నాయకులు సిహెచ్ గంగయ్య, బాబురావు, శరత్, నూతలపాటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.


కౌలు రైతులకు అవగాహన కల్పిస్తున్న హరిబాబు, గంగయ్య


కౌలు రైతులకు కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

కొల్లూరు : మండలంలోని చినపులివర్రు, తాడిగిరిపాడు, రాకింపాడు గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కౌలు రైతుల సంతకాలు బుధవారం సేకరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్ మాట్లాడుతూ సీసీఆర్ కార్డు భూ యజమాని సంతకం నిబంధన తొలగించాలని, గ్రామ సభల ద్వారా సిసిఆర్ కార్డులు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం అధికారానికి వచ్చిన ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే రద్దుచేసి నూతన ప్రభుత్వం కౌలు రైతులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బోనిగల సుబ్బారావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మనీలాల్, నాయకులు ఎం మనోజ్ కుమార్, ఎం సత్యనారాయణ, కె రమేష్ పాల్గొన్నారు.

భట్టిప్రోలు : వ్యవసాయ రంగంలో 70శాతంపైగా సాగు చేస్తున్న కౌలు రైతులకు రైతు సంతకంతో పని లేకుండా కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. మండలంలోని ఓలేరు, దాసరిపాలెం, గురిగపూడి, పెదపులివర్రు, భట్టిప్రోలు గ్రామాల్లో బుధవారం సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టి కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రస్తుతం అమలు చేస్తున్న సిసిఆర్సి కార్డులను భూ సంతకంతో పని లేకుండా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బోనిగల సుబ్బారావు, నాయకులు మురుగుడు సత్యనారాయణ, సిహెచ్ మణిలాల్, పి మనోజ్, కె రమేష్ పాల్గొన్నారు.


కొల్లూరులో కౌలురైతులతో మాట్లాడుతున్న టి కృష్ణమోహన్


ఎమ్మెల్యే కొండయ్యకు మద్దతునిస్తున్న వైసీపీ కౌన్సిలర్లు

కొండయ్యకు వైసిపి కౌన్సిలర్లు మద్దతు

ప్రజాశక్తి - చీరాల

ఎమ్మెల్యే కొండయ్యకు 10మంది వైసిపి కౌన్సిలర్లు మద్దతు ప్రకటించారు. గతంలో ఆమంచి కృష్ణమోహన్, కరణం బలరామకృష్ణమూర్తి వర్గీయలుగా కౌన్సిలర్లు రెండు గ్రూపులుగా ఉన్నారు. మారిన రాజకీయ పరిస్థితుల నేపధ్యంలో 10కౌన్సిలర్లు టిడిపికి మద్దతు తెలిపినట్లు ప్రకటించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే కొండయ్యను మర్యాద పూర్వకంగా కలిశారు. 2వ వార్డు ఎంద్రపాటి కెజియ, 31వార్డు సల్లూరు సత్యానందం, 26వ వార్డు పులేటి శోభనరెడ్డి, 27వ వార్డు పండ్లూరి శిరీష, 14వ వార్డు చుక్కా నాగలక్ష్మి, 23వ వార్డు అప్పల అరుణరెడ్డి, 24వ వార్డు ఈసర్ల సుజాత, 8వ వార్డు షేక్ సాహిదా, మించాల సాంబశివరావుతోపాటు మరో ఇద్దరు కౌన్సిలర్లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ అభివృద్ధి కోసం అందరినీ కలుపుక పోతున్నట్లు తెలిపారు. తనకు మద్దతు ఇచ్చిన కౌన్సిలర్లను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. చీరాల అభివృద్ధి తన ప్రథమ కర్తవ్యం అన్నారు. తన గెలుపులో ప్రజలు అందరూ భాగస్వాములు అయ్యారని అన్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట కౌన్సిలర్ ఉల్లిపాయల సుబ్బయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విద్యా సంస్థలకు బంద్ నోటీసులు

ప్రజాశక్తి - రేపల్లె


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జూలై 4న విద్యా సంస్థల బంద్‌ను తెలియజేస్తూ ప్రైవేలు, ప్రభుత్వ విద్యా సంస్థలకు నోటీసులు బుధవారం అందజేశారు. బంద్ జయప్రదం కోరుతూ పట్టణం, మండలంలోని విద్య సంస్థలకు నోటీసు ఇచిన అనంతరం ఎస్ఎఫ్ఐ డివిజన్ ఉపాధ్యక్షులు వై నవీన్ మాట్లాడారు. దేశ వ్యాప్తంగా నీట్ పేపర్ లీకేజి వల్ల వైద్య విద్యార్థులు నష్టపోయారని అన్నారు. దేశ వ్యాప్తంగా ప్రభుత్వ రంగంలో విద్యా సంస్థలో 61వేల పాఠశాలలను మూసివేశారని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రైవేట్ విద్యా రంగం విచ్చలవిడిగా పెరగటం వల్ల ప్రభుత్వ విద్యా వ్యవస్థ దెబ్బతింటుందని అన్నారు. వివిధ యూనివర్సిటీల్లో ప్రశ్నిస్తున్న విద్యార్థులపై పెడుతున్న అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు. నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర స్థాయిలో విద్యా రంగంలో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. తదితర డిమాండ్లతో జరుగుతున్న విద్యా సంస్థల బంద్ జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎం సూర్య ప్రకాష్, ప్రవీణ్, నాగార్జున, ప్రసాద్ పాల్గొన్నారు.

పల్లెల్లో చిచ్చు పెడితే సహించేది లేదు

ప్రజాశక్తి - బాపట్ల


గాయపడిన బాధితుడిని పరామర్శిస్తున్న నరేంద్ర వర్మ

పచ్చని పల్లెల్లో వివాదాలు సృష్టిస్తే చూస్తే సహించేది లేదని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. మండలంలోని పోతు రాజు కొత్తపాలెంలో దేవర మొక్కులు తీర్చుకుంటున్న టిడిపి నాయకులపై వైసిపి కార్యకర్తలు దాడులు చేయడంతో గాయపడి ఏరియా వైద్యశాల్లో చికిత్స పొందుతున్న టిడిపి నాయకులను ఆయన బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే రాజకీయం చేయాలిగాని, ఎన్నికలైపోయాక రాజకీయ పార్టీల కార్యకర్తలు, నాయకులు స్నేహ పూర్వక వాతావరణంలో కలిసి మెలిసి ఉండాలని అన్నారు. నియోజకవర్గంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు అల్లర్లు సృష్టించే వారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని అన్నారు. టిడిపి నాయకులపై దాడులు చేసి రెచ్చగొట్టే ధోరణి అవలంబిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ వివాదంపై పూర్తిస్థాయి సమాచారం అందించాలని పోలీసులను ఆదేశించారు. గ్రామాల్లో ఏ విధమైన వివాదాలకు తావు లేకుండా శాంతి భద్రతలు పరిరక్షించే విధంగా గట్టి చర్యలు

చిరు వ్యాపారులపై అధికారుల ప్రతాపం

- పోలీస్ బందోబస్తు తో
ఫుట్ పాత్‌పై ఉన్న బంకులు తొలగింపు
- జీవనోపాధి కోల్పోయిన పేదలు

ప్రజాశక్తి -కనిగిరి

ఫుట్‌పాత్‌పై అనేక సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులపై మున్సిపల్ అధికారులు తమ ప్రతాపాన్ని చూపారు. కనిగిరి పట్టణంలోని చెప్పుల బజారు, పామూరు బస్టాండ్, కందుకూరు రోడ్డు, ఒంగోలు రోడ్డు మార్గాలలోని ఫుట్‌పాత్‌లపై ఉన్న చిరు వ్యాపారులు బంకులను ప్రత్యేక పోలీసు బలగాల పర్యవేక్షణలో ఆధునిక యంత్రాలతో బుధవారం తొలగించారు. చిరు వ్యాపాలకు నష్టం జరిగేలా బంకులు ఎందుకు పనికిరాని విధంగా తొలగించారు.



బంకును తొలగిస్తున్న సిబ్బంది

అధికారులపై చర్యలు చేపట్టాలి : జివి. కొండారెడ్డి

వీధి విక్రేతల జీవనోపాధిని దెబ్బతీస్తూ బలవంతంగా బంకులు తొలగించిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం జోక్యం చేసుకొని వీధి వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జివి.కొండారెడ్డి, ప్రజా సంఘాల ఐక్యవేదిక కనిగిరి పట్టణ నేతలు పిసి. కేశవరావు, షేక్ బషీరా, పి. నరేంద్ర ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా మున్సిపల్ ,రెవెన్యూ, పోలీస్ అధికారులు కనిగిరి పట్టణంలోని అన్ని వీధులలోని రోడ్డు మార్గం వీధి విక్రయతలను ఖాళీ చేయించినట్లు వారు తెలిపారు. రోడ్ల వెడల్పు, సైడ్ కాలువల నిర్మాణం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పేరుతో అధికారులు ఈ చర్యలకు పాల్పడ్డారన్నారు. వీధి విక్రేత చట్టం ప్రకారం రోడ్డు మార్గంలో చిరు వ్యాపారాలు చేసుకునే వాళ్ళందరినీ సర్వే చేసి,వారికి గుర్తింపు కార్డులు ఇచ్చి, పట్టణాన్ని జోన్లుగా విభజించి వారి జీవనం చూపించాల్సిన బాధ్యత మున్సిపాలిటీ అధికారులపై ఉందనిగుర్తు చేశారు. అభివద్ధి కార్యక్రమాల సందర్భంగా నిర్వాసితుల చట్ట ప్రకారం ప్రత్యామ్నయం చూపించిన తర్వాతనే ఖాళీ చేయించాలన్న నిబంధనలను కూడా అధికారులు పాటించలేదన్నారు. బంకుల తొలగింపు అధికార పార్టీ మెప్పు కొరకు తప్ప ఇందులో ప్రజాప్రయోజనం ఏమీ లేదన్నారు. కనిగిరి పట్టణంలో అక్రమ, అనధికార లేఅవుట్లు, ప్రభుత్వ భూముల ఆక్రమణ, బలవంతంగా అసైన్డ్ భూముల స్వాధీనం తదితర పద్ధతిలో ధనవంతులు కోట్ల రూపాయల కాజేస్తుంటే వాటికి జోలికి వెళ్ళకుండా పేదల ఉపాధిని దెబ్బతీసే విధంగా వీధి వ్యాపారులను బలవంతంగా ఖాళీ చేయించడం సరికాదన్నారు. అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రజా సంక్షేమం, అభివద్ధిపై కేంద్రీకరిస్తుందని ఆశిస్తే కనిగిరి పేదలపై జులుం ప్రదర్శించి కానుకగా ఇచ్చారని ధ్దేవా వేశారు. రోడ్డు మార్గంలో చిరు వ్యాపారాలు చేసే వారందరినీ గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. వారు ఉపాధి పొందడానికి అవసరమైన స్థలాలను, రూములను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద కొంత భాగాన్ని వారికి కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వీధి వ్యాపారులందరూ సంఘటితమై ఉపాధి రక్షణకై పోరాడాలని వారు పిలుపునిచ్చారు.

వీధి వ్యాపారుల అండగా పోరాటం : దద్దాల



కనిగిరి పట్టణంలోని పలు రహదారుల్లో గత నలభై ఏళ్ళుగా ఫుట్‌పాత్‌పై బంకులు పెట్టుకొని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులపై దుకాలు తొలగించడం అన్యాయమని వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ తెలిపాడు. బాధితులకు అండగా పోరాడామని ఆయన పేర్కొన్నారు. కనిగిరికి మంజూరైన బైపాస్ రోడ్డును నిర్మిస్తే పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించవచ్చునని ఆయన తెలిపారు. ఆ దిశగా ఆలోచించి చర్యలు తీసుకువాల్సి ఉండగా మున్సిపల్ కమిషనర్ కేవలం అధికార పార్టీ నేతల ఆదేశాను శారం దుందుడు కూడుగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. వ్యాపారులకు కనీసం సమాచారం ఇవ్వకుండా, ప్రత్యామ్నం చూపకుండా బంకులను తొలగించడంతో వందలాది కుటుంబాలు వీధిన పడినట్లు తెలిపారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వీధి వ్యాపారులకు న్యాయం జరిగేంత వరకూ పోరాటం చేస్తానని ఆయన తెలిపారు.

మంత్రి స్వామికి సత్కారం

ప్రజాశక్తి-కొండపి

మీ సేవా కేంద్రాలనువ పూర్వ వైభం తీసుకు రావాలని మీ సేవా కేంద్రాల నిర్వాహకులు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజయనేయస్వామిని కోరారు. కొండపి నియోజకవర్గ పరిధిలోని మీసేవా కేంద్రాల నిర్వహకులు మంత్రి స్వామిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో టిడిపి హయాంలో అన్ని ధ్రువీకరణ పత్రాలు మీ సేవా కేంద్రాల మంజూరు చేసేవారని తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత మీ సేవా కేంద్రాలను నిర్వీర్యం చేసినట్లు తెలిపారు. సమస్యను సిఎం దృష్టికి తీసుకెళ్లి మీ సేవా కేంద్రాలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీ సేవా కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

హేమలతకు అభినందనలు

ప్రజాశక్తి-కొమరోలు : మండలపరిధిలోని అయ్యవారిపల్లె గ్రామానికి పసుపులేటి హేమలత అనే విద్యార్థిని కర్నాటకలో నిర్వహించిన 29వ ఆల్ ఇండియా లెవెల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ అండర్-19 విభాగంలో ఫైట్ స్పారింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించింది. తెలంగాణా రాష్ట్రం హైదరాబాద్‌లో నిర్వహించిన బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో బ్లాక్ బెల్ట్ సాధించింది. ఈ సందర్భంగా హేమలతకు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బొనేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్ : ఎల్ఐసి ఐసిఇయు 74వ వార్షికోత్సవ సందర్భంగా మార్కాపురం ఎల్ఐసి యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక వికలాంగుల ఆశ్రమంలోని పిల్లలు భోజనం చేసేందుకు 25 ప్లేట్లు, 25 గ్లాసులు అందజేశారు. భోజన సదుపాయం కల్పించారు. రోడ్లపై నివసిస్తూ వద్ధులు, అనాథలకు దుప్పట్ల పంపిణీ చేశారు. భోజన సౌకర్యం కల్పించారు. ఈ మార్కాపురం యూనిట్ ఎల్ఐసి సభ్యులు, హోంగార్డు చెన్నుపల్లి కాశయ్య పాల్గొన్నారు.

పెరటితోటలపై అవగాహన

ప్రజాశక్తి-దర్శి : భూసార పరీక్షలు చేసుకొని పెరటి తోటల రైతులు అధిక దిగుబడులు సాధించాలని స్థానిక కషి విజ్ఞాన కేంద్రం ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.శివ తెలిపారు. తాళ్లూరు మండలం దారంవారిపాలెం ఎస్‌సి కాలనీ రైతులకు పెరటి తోటలు పెంపకంపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హోం విజ్ఞాన శాస్త్రవేత్త టి.మానస మాట్లాడుతూ మహిళలు పెరటి తోటలు సాగు చేసుకొని ఆరోగ్యకరమైన కూరగాయలు, పండ్లు పండించుకోవాలన్నారు. అనంతరం దళిత బహుజన విశ్వ సెంటర్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పెరటి తోటల సాగుకు విత్తనాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మహిళా రైతులు పాల్గొన్నారు.

అధికారులతో సమావేశం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం : రాష్ట్రంలో ఆస్పిరేషనల్ బ్లాక్‌లుగా పది మండలాలు ఎంపికయ్యాని, అందులో యర్రగొండపాలెం ఒకటని డిఎల్‌డిఒ సాయికుమార్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశపు భవనంలో అన్ని శాఖల అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన విద్య, వైద్యం, పౌష్టికాహారం ,వ్యవసాయం, సామాజిక అభివృద్ధి తదితర అంశాలలో యర్రగొండపాలెం మండల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నాగేశ్వర ప్రసాద్, ఎంఇఒ ఆంజనేయులు, వెంకటాద్రిపాలెం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ నాయబ్ రసూల్, ఎపిఎం అడ్వర్డ్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుబ్బమ్మ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-పొదిలి

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియాను ఎంఆర్‌పిఎస్ నాయకులు కలెక్టర్ కార్యాలయంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు తొరటి ఆనంద, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు నేలపాటి రాజు, ఎంఆర్‌ఎంపి ఎంఎస్‌పి ఒంగోలు నియోజక ఇన్‌ఛార్జి తిరివిది బాబు, ఎంఆర్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు నర్సింగరావు, ఎంఎస్ పి రాష్ట్ర నాయకులు వర్ల దేవదాసు, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదిమల ప్రకాష్, మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షుడు గురిజాల బాబురావు, నాయకులు రావినూతల కోటయ్య, కాంతారావు, బసవయ్య, సురేష్, రాజా, కాకుమాను సుబ్బారావు, కిరణ్, బద్దిపూడి ఎడ్వర్డ్ ఉన్నారు.

ముగిసిన ఎల్లమ్మ కొలుపులు

ప్రజాశక్తి- పిసిపల్లి : మండల పరిధిలోని వెంగలాయపల్లి గ్రామంలో గత ఐదు రోజులుగా నిర్వహించిన ఎల్లమ్మ కొలుపులు బుధవారం ప్రశాంతంగా ముగిసిన కరణం గంగయ్య తెలిపారు. ఈ కొలుపుల్లో ప్రకాశం,నెల్లూరు, గుంటూరు, కష్ణ ,బాపట్ల,పల్నాడు, జిల్లాలు, తెలంగాణా రాష్ట్రం నుంచి సుమారు 50 వేలమంది పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. వెంగలాయపల్లి పంచాయతీ ఉపసర్పంచి కరణం వేమయ్య ఆధ్వర్యంలో ఈ కొలుపులు నిర్వమించారు. టిడిపి మండల మాజీ అధ్యక్షుడు కరణం తిరుపతిరావు , కరణం వాసు, సిహెచ్.వీరాంజనేయులు, కొండా తిరు పతయ్య, కమ్మ వెంకటనారాయణ, శివ, కోటపాటి రత్తయ్య మరియు గ్రామ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కొలుపుల నిర్వాహణ పట్ల టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్‌రావు సంతోషం వ్యక్తపరిచారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల : మండల పరిధిలోని చింతల ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో స్టాప్ డయేరియా, సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. తొలుత పెద్దదోర్నాలలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నాసర్‌రెడ్డి, ఎంఇఒ మస్తాన్ నాయక్, పంచాయతీ కార్యదర్శి మోహన్‌రావు, చింతల ప్రభుత్వ వైద్యశాల వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వేతన బకాయిలు చెల్లించాలని ధర్నా

ప్రజాశక్తి-కొమరోలు

బకాయి జీతాలు చెల్లించాలని కోరుతూ స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదుట పారిశుధ్య, స్వచ్ఛ భారత్ కార్మికులు బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు 20 నెలలు, స్వచ్ఛ భారత్ కార్మికులు 30 నెలలకు పైగా జీతాలు చెల్లించలేదని ఆగ్రహం చేశారు.కార్మికుల దీక్షకు మద్దతుగా సిపిఎం మహిళా సంఘం నాయకురాలు అంజమ్మ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం ఇవ్వడం లేదన్నారు. ఇచ్చే అరకొర జీతం కూడా సక్రమంగా ఇవ్వకపోతే వారు తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికుల జీతాలను చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

నూతన చట్టాలపై అవగాహన కలిగిఉండాలి : బెల్లంకొండ

ప్రజాశక్తి-పొదిలి : భారత ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన మూడు కొత్త చట్టాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలనిబెల్లంకొండ విద్యాసంస్థల డైరక్టర్ బెల్లంకొండ విజయలక్ష్మి తెలిపారు. మండల పరిధిలోని కంభాలపాడు గ్రామంలోని బిట్స్ విద్యాసంస్థల్లో భారతీయ న్యాయవ్యవస్థలోని కొత్త చట్టాలపై అధ్యయనం, అవగాహనా సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి మాట్లాడుతూ బ్రిటిష్ వలస పాలన నుంచి ఇప్పటి వరకు కొనసాగుతున్న న్యాయ చట్టాలు కనుమరుగై వాటి స్థానాలలో మన దేశీయ పేర్లతో మూడు కొత్తచట్టాలు అమలులోకి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, పార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారపుశెట్టి నాయుడు, బిఇడి కళాశాల ప్రిన్సిపల్ తోట శ్రీనివాసులు పాల్గొన్నారు.

మహిళలకు జీవనోపాధి కల్పించాలి : పీడీ

ప్రజాశక్తి- మార్కాపురం రూరల్

డ్వాక్రా సంఘాల మహిళలకు జీవనోపాధి కల్పించాలని డిఆర్‌డిఎ పీడీ వసుంధరా దేవి తెలిపారు. స్థానిక ఎస్‌సిబిసి కాలనీలోని డ్వాక్రా బజార్‌లో డిఆర్‌డిఎ సిబ్బందికి డ్వాక్రా మహిళలకు జీవనోపాదుల కల్పనపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ గ్రామాల్లోనే చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్‌విఇపి అడిషనల్ డైరెక్టర్ సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెర్ఫ్ డిపిఎం శేఖర్, లైవ్లీ హుడ్ డిపిఎం డేవిడ్, మార్కాపురం యర్రగొండపాలెం, గిద్దలూరు ఏరియా కోఆర్డినేటర్లు సుధాకర్, లక్ష్మి రెడ్డి, అంబేద్కర్, ఎపిఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఆర్‌డిఎ పీడీ వసుంధరాదేవి

జిల్లా కేంద్రమైన బాపట్లకు బస్సుల కొరత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

జిల్లా కేంద్రమైన బాపట్లకు ప్రజలు వివిధ రకాల పనులపై వచ్చి వెళుతుంటారు. జిల్లాస్థాయి ప్రభుత్వ కార్యాలయం అన్నీ జిల్లా కేంద్రంలో ఉండటం వలన నిరంతరం ఉద్యోగులు, విద్యార్థులు, వివిధ రకాల పనులపై వచ్చే ప్రజలు అధిక శాతం బస్సుల ద్వారానే ప్రయాణిస్తుంటారు. నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్న వేమూరు, రేపల్లె నియోజకవర్గాల ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లడానికి రహదారి సౌకర్యం ఉన్నప్పటికీ అందుకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రేపల్లె నుండి బాపట్ల వెళ్ళటానికి ప్రతిరోజు మూడు, నాలుగు సార్లు మినహా బస్సులు ప్రయాణించే పరిస్థితి లేదు. వేమూరి నుండి వెళ్లడానికి భట్టిప్రోలకు వచ్చి రేపల్లె నుండి వెళ్లే బస్సు ఎక్కి బాపట్ల వెళ్లాల్సి ఉంటుంది. అమర్తలూరు మండలం ప్రజలు చెరుకుపల్లి చేరుకొని ఆర్టీసీ బస్సు లేదా ఆటోల ద్వారా బాపట్లకు వెళుతుంటారు. చుండూరు మండలం నుండి బాపట్ల వెళ్ళటానికి ప్రయాణం మరింత నరకయాతన అనుభవిస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా కేంద్రానికి ప్రయాణించడానికి రేపల్లె నుండి ప్రతి గంటకు ఒక ఎక్స్ప్రెస్ బస్సు, ప్రతి రెండు గంటలకు ఒక పాసింజర్ బస్సు ప్రయాణిస్తూ ఉంటాయి. కానీ బాపట్ల వెళ్లడానికి మాత్రం రోజుకు మూడు లేదా నాలుగు ట్రిప్పులు మినహా బస్సులు లేకపోవడంతో జిల్లా కేంద్రానికి వెళ్లి, వచ్చే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మూడు లేదా నాలుగు ఆటోలను ఆశ్రయించి ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొందని ప్రయాణికులు వాపోతున్నారు. బాపట్ల వెళ్లడానికి రేపల్లె నుండి చీరాల వెళ్లే బస్సుల ద్వారా బాపట్లకు ప్రయాణిస్తుంటారు. అవి కూడా నిరంతరం లేకపోవడంతో ప్రజలు వ్యయ ప్రయాసలకు ఓడ్చి సమయం వృధా చేసుకుంటూ ఆటోల ద్వారా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రం కావడం వలన అనేక మంది ఉద్యోగస్తులు కూడా ఆయా శాఖల్లో పనిచేస్తూ ఉంటారు. వీరిలో అధిక శాతం బస్సులు, ఆటోల ద్వారానే ఆధారపడి ప్రయాణిస్తుంటారు. అదే రీతిలో బాపట్ల, చీరాల ప్రాంతం నుండి భట్టిప్రోలు, రేపల్లె, వేమూరు వంటి ప్రాంతాల్లో పనిచేసే ఉద్యోగస్తులు బాపట్ల లేదా చీరాల వెళ్ళటానికి సాయంత్రం నాలుగు గంటలు దాటితే ఒక బస్సు కూడా లేకపోవడంతో ఆటోల ద్వారా ప్రయాణిస్తే ఇంటికి వెళ్లటానికి 10గంటల సమయం అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



రేపల్లె - బాపట్ల ఆర్టీసీ బస్సు తగ్గిన ట్రిప్పులు

బస్సు వేసిన పది రోజులకి ఎత్తివేశారు

బాపట్ల నుండి వేమూరుకు ఆర్టీసీ డిపో గత మూడు నెలల క్రితం ఒక ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేసింది. ఈ బస్సు నిరంతరం వేమూరు నుండి బాపట్లకు వయా కొల్లూరు, భట్టిప్రోలు మీదగా తిరుగుతుందని ఆర్టీసీ అధికారులు అప్పట్లో ప్రకటించారు. దీని కనుగుణగా పది రోజులు మాత్రమే ఈ బస్సు నడిచింది. తదనంతరం బస్సును ఎలాంటి సమాచారం లేకుండానే ఎత్తివేశారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఈ బస్సు జిల్లా కేంద్రం బాపట్ల, చీరాల వెళ్లడానికి వేమూరు, కొల్లూరు, భట్టిప్రోలు మండలాల ప్రజలకు అత్యంత ఉపయోగకరంగా ఉంది. బాపట్ల నుండి భట్టిప్రోలు, రేపల్లె, వేమూరు ప్రాంతాలకు వెళ్లడానికి సాయంత్రం ఐదు గంటల తర్వాత ఒక్క బస్సు లేదని, వివిధ కార్యాలయాలకు రకరకాల పనులపై వెళ్లి తిరిగి రావడానికి అక్కడే 6గంటల సమయమైతే అక్కడి నుండి ఈ ప్రాంతాలకు రావడానికి ఆటోలు తప్ప మరో మార్గం లేదని, దీనివలన సమయం వృధా కావడమే కాక ప్రయాణానికి అధిక ఖర్చులు అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుంటూరు నుండి ఈ ప్రాంత ప్రజలకు జిల్లా కేంద్రం బాపట్లకు మారినప్పటికీ గుంటూరుకు మాత్రం ప్రతి గంటకు ఒక బస్సు చొప్పున ప్రయాణిస్తున్నాయని, మరి జిల్లా కేంద్రం బాపట్లకు ఎందుకు బస్సులు ఏర్పాటు చేయడం లేదని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ చూపి రేపల్లె, భట్టిప్రోలు, వేమూరు వంటి ప్రాంతాల నుండి బాపట్ల వవెళ్లటానికి ఆర్టీసీ బస్సు సర్వీసులను పెంచాలని ప్రజలు కోరుచున్నారు.


పిహెచ్‌సి ఆవరణలో ర్యాలీ ప్రారంభిస్తున్న సిబ్బంది

డయేరియాపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి -యద్దనపూడి

మండల కేంద్రమైన యద్దనపూడి గ్రామంలో డేరియా అవగాహన ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శ్రీహర్ష మాట్లాడుతూ ఎఎన్ఎంలు, ఆషాలు గృహ సందర్శనలో భాగంగా ఒఆర్ఎస్ ప్యాకెట్లు 0-5 వయస్సు కలిగిన పిల్లలు ఉన్న ప్రతి ఇంటికి అందించాలని అన్నారు. తల్లికి అతిసారా వ్యాధిపై అవగాహన కల్పించాలని చెప్పారు. కార్యక్రమంలో సిహెచ్ఒ ప్రసాద్, ఎస్‌యుఒ శేషగిరిరావు, సూపర్వైజర్లు నాగేశ్వరావు, శ్రీనివాసరావు, సునంద, రారాజు, కోటేశ్వరరావు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆషాలు పాల్గొన్నారు.


సబ్సిడీ వరి విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

వ్యవసాయాన్ని లాభసాటి చేయడమే లక్ష్యం

ప్రజాశక్తి - నగరం

మండలంలో కొత్తగా ఏర్పడిన ఎన్డీఎ కూటమి ఆధ్వర్యంలో రైతులకు ఉత్తమ సేవలందించడమే లక్ష్యంగా రైతు సేవా కేంద్రాలు పనిచేస్తాయని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. బోర మాదిగ పల్లెలో ఏర్పాటు చేసిన సబ్సిడీ వరి విత్తనాల పంపిణీలో ఆయన బుధవారం మాట్లాడారు. ఖరీఫ్ సీజన్ అత్యధికంగా సాగు చేసే వరి విత్తనాలను అన్నదాతలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉంచామని వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క కౌలు రైతు కౌలు అర్హత పత్రాలను పొందాలని చెప్పారు. దీని ద్వారా ప్రతి రైతు ప్రభుత్వ పథకాలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రూ.20వేలు అందించే పెట్టుబడి సాయం కూడా అందుతుందని తెలిపారు. ఎఒ వి రమేష్ బాబు మాట్లాడుతూ వ్యవసాయం దండగానే పరిస్థితి నుంచి పండగ అనేలాగా ప్రభుత్వం రాయితీలను అందిస్తుందని అన్నారు. వాటిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి మాన్యం నాగమణి, బెల్లవారిపాలెం సర్పంచ్ పరిశా శివరాం బాబు, మాజీ ఎంపిటీసీ వెలగపూడి రవి ప్రసాద్, పూడివాడ తెలుగుదేశం నాయకులు కాసాని శ్రీనివాసరావు, ఈదుపల్లి నాయకులు ఆళ్ల పూర్ణచంద్రరావు, నగరం నాయకులు లూక్కా గుడారంకయ్య, ఎఈఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎడిఎగా భాస్కరరావు

ప్రజాశక్తి - చీరాల


ఎడిఎ భాస్కరరావు

వ్యవసాయ సహాయ సంచాలకులు (ఎడిఎ)గా కట్టెబోయిన భాస్కరరావు బుధవారం నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఓడి బేసిస్‌పై ఎడిఎగా పనిచేసిన ఏఫ్రాయిమ్ ఓడి కాలం ముగిసినందున ఆయన గతంలో పనిచేసిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో చిన్నగంజాం మండలం వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న భాస్కరరావుకు ఆ బాధ్యతలు అప్పగించినట్లు ఉన్నత అధికారులు తెలిపారు.

టిడిపి మహాపాదయాత్రకు ఘన స్వాగతం

ప్రజాశక్తి - బాపట్ల


మహా పాదయాత్రకు స్వాగతం పలుకుతున్న నరేంద్రవర్మరాజు

తెలుగుదేశం విజయం సాధించిన సందర్భంగా కొల్లూరు నుండి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు చేపట్టిన విజయోత్సవ మహా పాదయాత్ర బుధవారం బాపట్ల - చీరాల రహదారిలో బాపట్ల కమ్మ జనసేవ సమితి కళ్యాణ మండపం వద్ద శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఘన స్వాగతం పలికారు. తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కనకాల మధుసూధన ప్రసాద్‌ను ఎంఎల్ఎ నరేంద్ర వర్మ ఘనంగా సత్కరించారు. మహా పాదయాత్రలో పాల్గొన్న టిడిపి నాయకులు, మహిళలకు నరేంద్ర వర్మ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అల్లూరి సురేష్ వర్మ, నర్రావుల గోపి, వెంకట్రావు, ముప్పలనేని శ్రీనివాసరావు, ఆర్ వెంకటేశ్వర్లు, ఇ హరిబాబు, మానం భద్రయ్య, కొల్లా శ్రీనివాసరావు, పల్లం సరోజిని, మద్దాల ఏడుకొండలు, కూనపురెడ్డి శ్రీనివాసరావు, జిట్టా శ్రీనివాసరావు, భోగిరెడ్డి రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యం

ప్రజాశక్తి - బాపట్ల


సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్డిఎ పిడి పిచ్చిరెడ్డి

స్వయం సహాయక సంఘాల్లో మహిళలకు జీవనోపాధి కల్పనలో భాగంగా ప్రతి మహిళను లక్షాధికారిగా చేయడమే ధ్యేయంగా క్షేత్రస్థాయి ఉద్యోగులు పనిచేయాలని డిఆర్డిఎ పిడి వై పిచ్చిరెడ్డి వెలుగు ప్రాజెక్ట్ అధికారులకు సూచించారు. మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఎపిఎంలు, సీసీ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక స్వాలంబనకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు అనగుణంగా ఎపిఎంలు, సీసీలు బాధ్యతతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ప్రతి డ్వాక్రా సంఘానికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసంధానంగా మహిళాభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు గ్రామాల్లో మహిళలకు తెలియజేసి వారి ఆర్థిక పరిపుష్టికి తోడ్పాటును అందించాలని అన్నారు. ఇప్పటివరకు మహిళా సంఘాల అభివృద్ధికి చేపట్టిన అంశాలపై ఆయన సమీక్షించారు. సమావేశంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు, ఏరియా కో ఆర్డినేటర్లు, స్త్రీనిధి అసిస్టెంట్, జనరల్ మేనేజర్, కంపోనెంట్ ఎపిఎంలు, బాపట్ల, రేపల్లె, వేమూరు, చీరాల, పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల పరిధిలోని ఏపీఎంలు, కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు, ఎల్‌సి సీసీలు, స్త్రీనిధి మేనేజర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణి

ప్రజాశక్తి - కర్లపాలెం

విద్యార్థులు చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలు అందుకుంటారని సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి అన్నారు. మండలంలోని ఎట్రావారిపాలెం ప్రాథమిక పాఠశాల్లో విద్యార్థులకు స్టూడెంట్ కిట్ (పుస్తకాలు, బ్యాగ్, యూనిఫామ్, బెల్ట్, షు) ను ఆమె పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అందరూ బాగా చదువుకొని మంచి మార్కులతో ఉతీర్ణ శాతం అందుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి డి పద్మావతి, హెచ్ఎం కె జ్యోతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


జూట్ బ్యాగులు పంపిణీ చేస్తున్న రోటరీ ప్రతినిధులు

ప్లాస్టిక్ రహితంతో పర్యావరణ రక్షణ

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణ ప్రజా సంఘాలు, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ ప్రేమికులు, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు సౌజన్యంతో జూట్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ ఎం సత్యనారాయణ ప్లాస్టిక్ కవర్స్ నిషేధంపై అధికారులు తమకు పదే పదే జీఒలు, సూచనలు ఇస్తున్నారని అన్నారు. అందుకు అనుగుణంగా తాము పయనిస్తున్నామని అన్నారు. నిషేధంనకు వ్యాపారులు, ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. పట్టణంలో త్వరలో పూర్తి ప్లాస్టిక్ బ్యాగుల నిషేధం అమలు చేస్తామని కమిషనర్ అన్నారు. రోటరీ మాజీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ ప్రపంచ ప్లాస్టిక్ బ్యాగుల రహిత దినోత్సవం సందర్భంగా ప్రతిఏటా ఈ విధంగానే ఎన్నో అర్జీలు సంబంధిత అధికారులకు అందజేస్తున్నామని అన్నారు. కానీ ఎలాంటి నిర్మూలన చేపట్టలేదని అన్నారు. దీనిపై ఒక్క అడుగు కూడా ముందుకు వెళ్లలేదని అన్నారు. అందుకు సంబంధిత అధికారులే ప్రధాన బాధ్యులని అన్నారు. వన్ టైం యూస్ ప్లాస్టిక్ బ్యాగ్స్ వినియోగం చూస్తుంటే రోజు రోజుకీ విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్ల వినియోగం పెరిగి పోతుందని అన్నారు. మనం మానకుంటే మానవాళికి త్వరలోనే పెను ఉప్పెన పొంచి ఉన్నదని అన్నారు. ప్రతి ఒక్కరూ కాటన్ బ్యాగ్స్ లేక జ్యూట్ బ్యాగ్స్ వాడాలని అన్నారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళి, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నర్ షేక్ మహమ్మద్ రఫీ, చిన్ని మురళి, కావూరి రఘు చంద్, యు దేవపాలన, పి శ్రీరామచంద్రమూర్తి, నాగయ్య, భువనేశ్వరి, శ్రీనివాసరావు, రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

నివేశనా స్థలాల పరిస్థితి ఏమిటి?

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వైసీపీ ప్రభుత్వ పాలనలో నిరుపేదలకు కేటాయించిన నివేశన స్థలాల్లో ఓసి క్యాటగిరి కింద ఉన్న కాపు, వైశ్య, బ్రాహ్మణ వంటి కులాల నిరుపేదలకు నివేశన స్థలాలు కేటాయించారు. ఈ స్థలాలకు ప్రభుత్వం నుండి పట్టాలు మాత్రం లబ్ధిదారుల చేతికి అందించారే తప్ప స్థలాలను మాత్రం చూపించలేదు. దీనికి కారణం జగనన్న కాలనీ సమీపంలో ప్రభుత్వం సేకరించి కొనుగోలు చేసిన రెండెకరాల భూమిని కౌలుదారుడు ఈ భూమిని స్థలాలకు కేటాయించటానికి వీలులేదని గతంలో తనకు విక్రయించి కొంత అడ్వాన్స్ సొమ్మును తీసుకున్నారని, తనకు న్యాయం చేసేవరకు భూమిని స్థలాలకు కేటాయించరాదంటూ గతంలో అధికారులను ఆశ్రయించి న్యాయం జరగకపోవడంతో కోర్టులో దావా వేశాడు. దీంతో కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ ఈ స్థలంలో లబ్ధిదారులకు పట్టాల మంజూరు చేశారే తప్ప వాట్లో విడగొట్టి అప్పగించలేదు. ఈ తతంగం గత నాలుగేళ్లుగా జరుగుతూనే ఉంది. కోర్టు పరిధిలో ఉంది కనుక కోర్టులో తీర్పు వచ్చేంతవరకు తామేమి చేయలేమని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పుకుంటూ కాలయాపన చేశారని లబ్ధిదారులు వాపోతున్నారు. ఈ భూమి తన స్వాధీనంలో ఉందని, తనకు న్యాయం చెయ్యాలని కౌలుదారుడు అధికారుల దృష్టికి తీసుకువెళ్లాడు. ఆ సమయంలో అప్పటి అధికారులు కౌలుదారుడు, భూ యజమానిని కూర్చోబెట్టి సమస్య పరిష్కరించి, భూమిని కొనుగోలు చేసి ఉంటే నేడు ఈ పరిస్థితి జరిగేది కాదని అంటున్నారు. అధికారుల నిర్లక్ష్యం, అప్పటి ప్రజా ప్రతినిధుల ఒత్తిడి నేడు తమకు శాపంగా మారిందని ఓసి లబ్ధిదారులు వాపోతున్నారు. సమస్యాత్మకంగా ఉన్న భూమిని అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు వారి కమిషన్ల కోసం కక్కుర్తి పడి భూమిని కొనుగోలు చేసి భూ యజమానులకు ప్రభుత్వ సొమ్మును జమ చేయించి ప్రభుత్వాన్ని కూడా మోసం చేశారని ఆరోపిస్తున్నారు. సమస్యాత్మకంగా ఉన్న ఈ భూమిని వదిలేసి మరో భూమిని కొనుగోలు చేసి పట్టాలు ఇస్తే ఇబ్బంది ఉండేది కాదని అంటున్నారు. వీరి కమిషన్ల పుణ్యమా అంటూ తమకు పట్టాలు ఇచ్చినప్పటికీ స్థలం మాత్రం చేతికి అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివలన నిరుపేదలైన తము గృహాలు నిర్మించుకునే యోగ్యత లేక నేటికీ అద్దె ఇళ్లలోనే మగ్గాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతన ప్రభుత్వ పాలనలోనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించి తమకు కేటాయించిన స్థలాలను తమకు ఇప్పించాలని, లేదా మరో ప్రాంతంలో కొనుగోలు చేసైనా స్థలాలు కేటాయించి న్యాయం చేయాలని ఓసి లబ్ధిదారులు కోరుచున్నారు.



భట్టిప్రోలు జగనన్న కాలనీ నివాస గ్రహాలు

బాధిత కుటుంబానికి ఎంఎల్ఎ ఆనందబాబు పరామర్శ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలులోని అద్దేపల్లి గ్రామానికి చెందిన గార్యాల కోటయ్య మూడు రోజుల క్రితం కృష్ణా నదిలో ఈతకు వెళ్లి మునిగి మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని శాసన సభ్యులు నక్క ఆనందబాబు బుధవారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని భరోసాని ఇచ్చారు. తొలుత తహాశీల్దారు కార్యాలయంలో వివిధ గ్రామాల నాయకులతో చర్చించారు. సమస్యలను నాయకులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పల్లికోన గ్రామంలో వైసిపి పాలనలో గ్రామానికి చెందిన నాయ కులు, సర్పంచి నిబంధనలకు విరుద్ధంగా మట్టి త్రవ్వకాలు చేపట్టి ఇరువైపులా ఉన్న రైతులకు తీవ్ర ఆటంకం కలిగించారని సమీప రైతులు ఆనందబాబుకు ఫిర్యాదు చేశారు. ఈ సమస్యపై పోలీస్ స్టేషన్లో మట్టి త్రవ్వకాలు చేపట్టిన అక్రమార్కులపై కేసులు నమోదయి ఉన్నాయి. రాసూరులోని పంట పొలాలు సుమారు 8 నుండి 10 అడుగుల లోతు మట్టి త్రవ్వకాలు చేపట్టడంతో ఇరువైపులా ఉన్న పొలాలు విరిగిపోయి లోపలకు పడిపోయే ప్రమాదం ఉందని, తమ పంట పొలాలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడిన దృష్ట్యా తగిన చర్యలు చేపట్టాలని ఇరువైపుల రైతులు విన్నవించు కున్నారు. దానిపై తహశీల్దారు కార్యాలయంలో ఆనందబాబు సమీక్షించారు. ఓలేరు గ్రామంలో పంట పొలాలకు వెళ్లే డొంక రహదారికి ఇరువైపులా గ్రామస్తులు గడ్డివాములు, పశువుల కొట్టాలు ఏర్పాటు చేసుకోగా వాటిని వైసిపి నాయకులు తొలగించి ఇబ్బంది పెట్టిన దృష్ట్యా ఈ సమస్యను కూడా పరిష్కరించాలని కోరారు. ఈ రెండు సమస్యలను ఆ పార్టీ నాయకులు, గ్రామస్తులను పిలిపించి సమస్య తీవ్రం కాకుండా తగిన చర్యలు తీసుకుని ఇరువురికి న్యాయం జరిగే విధంగా చూడాలని తహశీల్దారుకు సూచించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, వాకా శేషుబాబు, ఎడ్ల జయసిలరావు, బట్టు మల్లికార్జునరావు, వై కరుణ శ్రీనివాసరావు, మాచర్ల నాగరాజు, మోటూరు పుణ్య శ్రీనివాసరావు, నూతక్కి దినకర బాబు, రామ కోటేశ్వరరావు, రాయన ప్రసాదరావు పాల్గొన్నారు.



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు



ఫిర్యాదుపై విచారిస్తున్న డిఎస్పి మురళీకృష్ణ

రోడ్డు వివాదంపై విచారణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పెసర్లంక గ్రామం లో దళితులకు కేటాయించిన భూమిలో నుండి రైతులు పంట పొలాల్లోకి వెళ్ళేందుకు దారిని ఏర్పాటు చేసుకున్న దృష్ట్యా దళితుల భూమిలో దౌర్జన్యంగా రైతులు రహదారిని ఏర్పాటు చేశారని, అడ్డొచ్చిన తమపై దౌర్జన్యం చేయడమే కాక కులం పేరుతో దూషించారని గ్రామానికి చెందిన దళిత నాయకుడు యన్నం సురేష్ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఎస్సీ కమిషన్ ఆదేశాల మేరకు ఈ ఫిర్యాదును పురస్కరించుకొని రేపల్లె డిఎస్పి మురళీకృష్ణ బుధవారం సంఘటన ప్రాంతాన్ని పరిశీలించారు. ఫిర్యాదు దారులతో విచారణ చేశారు. ఎన్నో ఏళ్లుగా రహదారి ప్రక్కనున్న యన్నం సురేషుకు చెందిన భూమిలో నుండి పంట పొలాల్లోకి వెళ్లేందుకు రహదారి కావాలని రైతులు పట్టుబట్టారు. అయితే సురేష్ రైతులకు రహదారిని ఇచ్చేందుకు ఒప్పుకోకపోవడంతో రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్న రైతులు ఇటీవల కంకర రహదారి ఏర్పాటు చేసుకున్నారు. ఈ ఘటనలో సురేషు, తన తల్లిపై రైతులు దాడి చేశారని, న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా విచారణ చేపట్టిన డిఎస్పి రైతులకు రహదారి అవసరమే కదాని, అడ్డుకుంటే ఈ భూమిని రద్దు చేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని డిఎస్పి హెచ్చరించినట్లు సురేష్ తెలిపారు. డీఎస్పీ హెచ్చరిక బెదిరించే విధంగా ఉందని సురేష్ వాపోయాడు.

బొబ్బేపల్లిలో సర్పంచి పేరుతో బోర్డు వివాదం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మండలంలోని బొబ్బేపల్లి పంచాయితీలో పార్టీలకు అతీతంగా ఎన్నికైన సర్పంచ్ పేరు కనిపించకుండా టిడిపి అధికారంలోకి రావడంతో చంద్రబాబు ఫోటోతో బ్యానర్ కట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ తాళ్లూరి లావణ్య స్థానిక ఎంపిడిఓకు ఫిర్యాదు చేశారు. 2021లో పంచాయితీ ఎన్నికల్లో తాను సర్పంచ్‌గా ఎన్నికైనట్లు తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయం బోర్డుపై తన పేరును బులుగు, ఆకుపచ్చ రంగుల్లో రాయించుకున్నారు. 2024ఎన్నికల్లో ప్రభుత్వం మారింది. ప్రస్తుతం టిడిపి కూటమి అధికారానికి వచ్చింది. దీంతో చంద్రబాబు ఫోటోతో పంచాయితీ కార్యాలయంపై పసుపు రంగు బోర్డు ఏర్పాటు చేశారు. టిడిపికి చెందిన బోర్డు ఏర్పాటు చేయడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానిక పంచాయతీ కార్యదర్శికి, మార్టూరు ఎంపిడిఓ గోరికపూడి నితిన్‌కు ఫిర్యాదు చేశారు. 2025 ఏప్రిల్ వరకు సర్పంచ్‌గా తనకు కాలపరిమితి ఉండగా నిబంధనలు ఉల్లంఘించి సర్పంచ్ పేరు కనబడకుండా బ్యానర్ ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. నూతనంగా ఎంపికైన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, స్థానిక ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు ఫోటోల ఏర్పాటు చేయడంలో తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, దీని కోసం సర్పంచ్ పేరు కనబడకుండా బ్యానర్ ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధమని తన ఫిర్యాదులో పేర్కొన్నారు.



పంచాయితీ కార్యాలయ పాత, కొత్త బోర్డులు

పూడ్చిన మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని గురిజేపల్లి ఎస్సీ కాలనీలో ఏప్రిల్ 13న కాశిమల్ల పావని (19) అత్తవారింట ఉరి వేసుకుని మృతి చెందడంతో అప్పట్లో పోలీసులు అనుమానాస్పదంగా కేసు నమోదు చేశారు. రెండు కుటుంబాల మధ్య రాజీ కుదిరేంతవరకు రెండు రోజులు పాటు అత్యంత గోప్యంగా మృతదేహాన్ని ఉంచి ఏప్రిల్ నెల 15న సాయంత్రం పూడ్చి పెట్టారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో ఎస్ఐ సురేష్ ఏప్రిల్ 16న విచారించారు. విఆర్ఓ ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేశారు. పావనికి అదే గ్రామానికి చెందిన కాశీమల్ల శివకోటితో ఏడాది క్రితం వివాహం చేశారు. ఆమె మృతదేహాన్ని రెండు రోజులు గోప్యంగా ఉంచడం అనుమానాలకు తావిస్తుండగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు పూడ్చిన పావని మృతదేహానికి శవ పరీక్షలు చేయాల్సి ఉంది. పోలీసులు అప్పట్లో వైద్యాధికారులకు దరఖాస్తు చేసినా శవపరీక్షలు చేయలేదు. శవ పరీక్ష జరగనిదే ఈ కేసు దర్యాప్తు సాగే అవకాశం లేదు. ఎట్టకేలకు బుధవారం స్మశానంలో పూడ్చిన ఆమె మృతదేహాన్ని వెలికి తీసి తహశీల్దారు టీ ప్రశాంతి, ఎస్ఐ సురేష్ సమక్షంలో వైద్య బృంధం పోస్టుమార్టం నిర్వహించారు.



మృతదేహాన్ని వెలికి తీస్తున్న దృశ్యం



ఘటనా స్థలంలో ఢీ కొన్న రెండు మోటారు సైకిళ్ళు

రెండు బైకులు ఢీకొని నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని సంతమాగులూరు, పుట్టావారి పాలెం అడ్డ రోడ్డు గ్రామాల మధ్య గుంటూరు, కర్నూలు రహదారిపై రెండు మోటార్ సైకిళ్ల ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో నలుగురు యువకులకు తలలు పగిలి బుధవారం తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని బండివారిపాలెం ఎస్సీ కాలనీకి చెందిన చుండి పండు, కారుమూరి రాజు అనే ఇద్దరు సంతమాగులూరు హైస్కూలుకు సర్టిఫికెట్ల పనిపై వెళ్ళి అక్కడ నుండి మోటార్ సైకిల్‌కు పెట్రోల్ పోయించుకునేందుకు సంతమాగులూరు నుండి అడ్డ రోడ్డు వైపు బయలుదేరారు. మార్గమధ్యలో రహదారి పక్కనే ఉన్న పెట్రోల్ బంక్ వైపు మోటార్ సైకిల్ తిప్పుతుండగా అడ్డ రోడ్డు సమీపంలో గ్రానైట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన హేమంద్ర కుమార్, తమన్ మరో వ్యక్తి మోటార్ సైకిల్‌పై అడ్డరోడ్డు నుండి సంతమాగులూరు వైపు వస్తు ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్‌ను ఢీ కొట్టారు. దీంతో బైకులపై ఉన్న నలుగురు యువకులకు తలలు పగిలి తీవ్ర రక్తస్రావం అయ్యింది. ఇరువురి మోటార్ సైకిళ్ళు నుజ్జు నుజ్జు అయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనం ద్వారా నరసరావుపేట మదర్ థెరీసా హాస్పిటల్‌కు తరలించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన హేమంతర కుమార్, తమన్ ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలిసింది.



ఎమ్మెల్యే కొండయ్యను సత్కరిస్తున్న మహిళలు

ఆడబిడ్డలకు అన్యాయం జరిగితే సహించం..

ప్రజాశక్తి - చీరాల

ఆడబిడ్డలకు అన్యాయం జరిగితే టిడిపి కూటమి ప్రభుత్వంలో ఎంతటి వారైనా సహించేదే లేదని శాసన సభ్యులు ఎంఎం కొండయ్య అన్నారు. ఇటీవల ఈపురుపాలెంలో జరిగిన ఘటనలో సదరు బాలిక కుటుంబానికి సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకుని అన్నీ విధాలుగా అండగా ఉన్న శాసన సభ్యులు కొండయ్యకు జనసేన వీరమహిళలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో ఆడపిల్ల గౌరవానికి అవమానం జరిగేలా ఎంతటి వ్యక్తులైనా వ్యవహరిస్తే సత్వరమే చర్యలు తీసుకుంటామని అన్నారు. తప్పు చేసిన దోషులను ఏమాత్రం ఉపేక్షించేదిలేదని అన్నారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అన్ని విధాలా ఆదుకుంటామని తెలిపారు. ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. పోలీసులూ రక్షణగా ఉంటారనని అన్నారు. కార్యక్రమంలో జనసేన వీర మహిళలు వై భాగ్యలక్ష్మి, వై నాగలక్ష్మి, కాళికా, కె శిరీష,బి ప్రియ, చేనేత విభాగ ఉపాధ్యక్షురాలు బూడిద సౌజన్య, జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా చేనేత వికాస విభాగ ఉపాధ్యక్షులు పింజల సంతోష్ కుమార్, బూడిద వరం, మైనార్టీ నాయకులు షేక్ బాషా, షేక్ కాలేషా పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తల అభివృద్ధి నా బాధ్యత

ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తన గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ నాయకులు, కార్యకర్తలను అభివృద్ధి చేయటం తన బాధ్యతని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. ఒంగోలు ఆస్టోనా ఫంక్షన్ హాలులో బుధవారం టిడిపి క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు, జనసేన నాయకులు, బిజెపి నాయకులతో విస్తృత స్థాయి సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ ఎన్నికలలో అందరూ కస్టపడి ఒంగోలు నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో మాదిరి కాకుండా ఈసారి అందరిని ఆర్థికంగా, సామాజికంగా అభివద్ధి చేయడం తన బాధ్యతని తెలిపారు. ఒంగోలు నియోజకవర్గాన్ని ఆదర్శ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల

నియోజవర్గంగా తీర్చిదిద్దేందుకు తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి, బొద్దులూరి ఆంజనేయులు, జనసేన పార్టీ నాయకులు బ్రహ్మయ్య, మలగా రమేష్, ప్రసాద్, టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు, నగర అధ్యక్షులు కొరారి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు కలెక్టర్‌గా వెంకట మురళి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా


వెంకట మురళి

బాపట్ల జిల్లా కలెక్టర్‌గా జె.వెంకట మురళి కలెక్టరేట్‌లో గురువారం ఉదయం 11:00 గంటలకు బాధ్యతలు స్వీకరించనున్నారు. జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్.శ్రీధర్ అన్నమయ్య జిల్లాకు ఉద్యోగోన్నతిపై కలెక్టర్‌గా వెళ్లనుండటంతో గురువారం బాధ్యతల నుంచి రిలీవ్ కానున్నారు.


కలెక్టర్‌తో మాట్లాడుతున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

కలెక్టర్‌ను కలిసిన రెడ్‌క్రాస్ ప్రతినిధులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రెడ్‌క్రాస్ అధ్యక్షులు, కలెక్టర్ తమీమ్ అన్సారీయాని రెడ్‌క్రాస్ చైర్మన్ ప్రకాష్‌బాబు, మేనేజింగ్ కమిటీ సభ్యులు వారి ఛాంబర్‌లో కలిసి ఆమెను ఘనంగా సత్కరించారు. త్వరలో నిర్వహించే మేనేజింగ్ కమిటీ సమావేశానికి అధ్యక్షులైన కలెక్టర్‌ను ఆహ్వానించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ ట్రెజరర్ రాఘవ, మేనేజింగ్ కమిటీ సభ్యులు ప్రసన్నరాజు, మారెళ్ళ సుబ్బారావు, శివం శ్రీహరి, కోటేశ్వరమ్మ, అడ్మిన్ సుధాకరరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'ఉపాధి హామీ' పనుల్లో నాణ్యత కీలకం

అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్


కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఉపాధి హామీ చట్టం కింద చేపట్టే పనులలో నాణ్యత, సత్వరం పూర్తి చేయటం ఎంతో కీలకమని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం ఆమె ప్రకాశం భవనంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. డ్వామా ఆధ్వర్యంలో వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా చేపడుతున్న పనులపై ఆమె ఆరా తీశారు. జిల్లాలోని కూలీలకు లభిస్తున్న రోజువారీ వేతనం, రాష్ట్ర స్థాయిలో లభిస్తున్న రోజువారీ సగటు వేతనం, జిల్లాలో కల్పిస్తున్న పని దినాల సంఖ్య, రాష్ట్ర స్థాయిలో సగటు పని దినాల సంఖ్య తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. సమావేశంలో డ్వామా పీడీ అర్జున రావు, అదనపు పీడీ (వాటర్ షెడ్) వండర్ మెన్, జిల్లా ఉద్యానశాఖ అధికారి వై.గోపిచంద్, ఏపిఎం ఐపి పీడీ పివి రమణ, జిల్లా పట్టు పరిశ్రమ అధికారి సుజయ్ కుమార్, డ్వామా ఏపిడిలు, ఏపిఒలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పది, ఇంటర్ ఎంతో కీలకం

ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

విద్యార్థులకు పదోతరగతి, ఇంటర్ మీడియట్ తరగతులు చాలా కీలకమైనవని, వాటిలో రాణించి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సంతనూతలపాడు శాసన సభ్యులు బిఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం స్తానిక జడ్పీ హైస్కూల్ ఆవరణలో విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి డి వెంకారెడ్డి అధ్యక్షత వహించారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యేను ఘనంగా సత్కరిం చారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని ఎన్ ఉమామహేశ్వరి, ఎంపీపీ బి విజయ, గ్రామ సర్పంచ్ దర్శి నాగమణి, మాజీ సర్పంచులు రంపతోటి అంకారావు, మన్నం రంగనాయకమ్మ మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.


కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్

పుట్టుకతో వచ్చే లోపాలు గుర్తించాలి

ఎన్‌సిడి జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ భగీరథి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పిల్లలలో పుట్టుకతో వచ్చే లోపాలు గుర్తించి త్వరితగతిన వైద్య సేవలు అందించాలని నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్(ఎన్‌సిడి) జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ భగీరథి పేర్కొన్నారు. ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సమావేశ మందిరంలో రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా పుట్టుకతో వచ్చే లోపాలపై వైద్యాధికారులు, ఏఎన్ఎంలకు రెండవ విడత శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సమగ్ర నవజాత శిశువులను స్క్రీనింగ్ చేసే విధానంపై వైద్య సిబ్బందికి మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. కార్యక్రములో డాక్టర్ శ్రీ చందు, డాక్టర్ బి.తిరుమలరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ భగీరథి

సమగ్ర శిక్ష ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి

ఎమ్మెల్యే దామచర్లకు ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులకు మే, జూన్ నెలలకు వేతనాలు విడుదల చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావును జెఎసి నాయకులు కోరారు. స్థానిక దామచర్ల నివాసంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్లను కలసిన వారు అభినందనలు తెలియజేశారు. సమగ్ర శిక్షలో సమస్యలపై ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు కళ్యాణి, ప్రకాశం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ ముఖ్య నాయకులు టి రవికుమార్ , రోజర్ బిన్ని, ఆనంద్, రత్నకుమారి, సుల్తాన్ భాషా, సంపత్, మాధవాచారి, శ్రీనివాసులు, వేణు, మోహన్ రావు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే దామచర్లకు వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగులు

బాబాల ఆశ్రమాలన్నింటినీ మూసివేయాలి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశంలో బాబాల ఆశ్రమాలన్నింటిని మూసివేయాలని, బాబా అని పేరు చెబితే అరెస్టు చేయాలని ఎపి హేతువాద సంఘం అధ్యక్షులు నార్నె వెంకట సుబ్బయ్య ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉత్తరప్రదేశ్ హథ్రాస్‌లోని బోలె బాబా ఆశ్రమంలో జరిగిన తొక్కిసలాటలో 120 మందికి పైగా చనిపోవటం విచారకరమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే దేశంలోని ఆశ్రమాలన్నింటినీ మూసివేయాలన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే దామచర్ల

ప్రజాశక్తి -ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఏ.తమీమ్ అన్సారియాను ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలసిన ఎమ్మెల్యే దామచర్ల ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వీరు పలు విషయాలు చర్చించుకున్నారు.


కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-చీమకుర్తి

ఎంఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మక్కెన థామస్ ఆధ్వర్యంలో చీమకుర్తిలో గాంధీనగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో సుమారు 125 మంది పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షేక్ సర్దార్, గొల్లపూడి వెంకట్రావు, గోపవరపు శ్రీను, ముప్పూరి రంగా, భాసం శ్రీనివాసులు, చలువాది రమేష్, బొక్కా రత్నం విచ్చేశారు. ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ ప్రైవేటు స్కూళ్లకు తగ్గకుండా గవర్నమెంట్ స్కూలుని నడిపిస్తున్నారని..హెడ్ మాస్టర్ చాట్ల శ్రీనివాసరావుని, టీచర్లను అభినందించారు. సభకు స్కూలు హెచ్ఎం చాట్ల శ్రీనివాసరావు, గారు అధ్యక్షత వహించారు. టీచర్స్ శివలీల, శైలజ, సుబ్బలక్ష్మి, నాగలక్ష్మి పాల్గొన్నారు.


విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న థామస్

బావిని పూడ్చి..సత్రాన్ని కూల్చేసి..

- విలువైన స్థలం ఆక్రమించిన వైనం
- ఓ పాఠశాల యాజమాన్యం నిర్వాకం.!

ప్రజాశక్తి-మార్కాపురం

ఆ ప్రైవేటు పాఠశాలకు నిబంధనల మేరకు స్థలం లేదు. ఉన్న స్థలం భవనాలకే సరిపోయింది. ఆట స్థలానికి, పార్కింగ్‌కు స్థలం లేదు. పాఠశాల ముందు భాగాన కొంత స్థలం ఉంది. అది ఆర్అండ్‌బి శాఖకు చెందింది. అప్పట్లో మాధవరెడ్డి అనే వ్యక్తి సమాజానికి సేవ చేయాలనుకున్నాడు. బాటసారులకు దాహర్తి తీర్చేందుకు అందులో బావిని నిర్మించాడు. ఎండ సమయంలో సేద తీరేందుకు నీడ కోసం సత్రం అప్పట్లో నిర్మించారు. ఆయన చేసిన మంచి పనిని పెద్దలు కొందరు ఇప్పటికీ గుర్తుంచుకున్నారు. అయితే ఆయన జ్ఞాపకాలు, దాతృత్వాన్ని నామరూపాల్లేకుండా చిదిమేసింది పాఠశాల యాజమాన్యం. బావిని పూడ్చిసి..సత్రాన్ని కూల్చేసి.. ఆ స్థలాన్ని ఆక్రమించింది..

మార్కాపురం పట్టణంలోని ఎస్‌వికెపి కళాశాల రోడ్డులో బావి, ఓ సత్రం ఉన్నాయి. ప్రస్తుతం అవి వాడుకలో లేవు. ఇదే అదునుగా చేసుకున్న ఓ పాఠశాల యాజమాన్యం బావి, సత్రం ఉన్న స్థలంపై కన్నేకన్నేసింది. ఏటా కొద్దిగా ఆక్రమిస్తూ వెళ్లింది. కొంత కాలానికి బావిలో భూగర్భజలాలు అడుగంటాయని, దీంతో విద్యార్థులకు ప్రమాదమని పూడ్చివేశారు. మరి కొంత కాలానికి సత్రం శిథిలావస్థకు చేరింది. సత్రం అలా ఉంటే ప్రమాదమనే సాకుతో కూల్చివేశారు. ఆ తరువాత ఆ స్థలం అంతా చదును చేయడంతో ఆరు వందల గజాల స్థలం ఆ పాఠశాలకు కలిసివచ్చింది. ఆ స్థలంలో పాఠశాల వాళ్ళ టాయ్‌లెట్స్ నిర్మించారు. చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టారు. అంతటితో ఆగకుండా ఆర్అండ్‌బి రహదారిపై కూడా గ్రిల్స్ వేసి కొంత గార్డెన్ ఏర్పాటుచేశారు. దీంతో ఎస్‌వికెపి కళాశాల సమీపంలోని పాఠశాల యాజమాన్యం ఆక్రమణలతో ఆ పాఠశాలకు ఆనుకుని ఉన్న రహదారి పొడవునా రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళ ఆ పాఠశాల బస్సులన్నీ రోడ్డుపై అడ్డుగా ఉంచుతున్నారు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. ఆక్రమణలు తొలగిస్తే అక్కడ రహదారి విశాలంగా ఉంటుందని సంబంధిత అధికారులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.


ఆక్రమణకు గురైన స్థలం

ఆక్రమిత స్థలం విలువ రూ. 6 కోట్లు.!

పాఠశాల యాజమాన్యం ఆక్రమించిన స్థలం ఖరీదైనదే.. ఇప్పుడు ఆ ప్రదేశం అంతా కమర్షియల్‌గా మారింది. పట్టణంలో ఒకప్పుడు అది చివర. ఇప్పుడు అదే మంచి సెంటర్‌గా మారింది. రహదారి ఆనుకుని చదరపు గజం స్థలం రూ.లక్ష అంటే తక్కువే. ఈ లెక్కన ఆరు వందల గజాల స్థలం ఖరీదు అక్షరాల రూ.ఆరు కోట్లు అన్న మాట.!

సయ్యద్ షహనాజ్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్


షహనాజ్

సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు సయ్యద్ షహనాజ్‌కు ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసర్చ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. గత నెల 29న బెంగళూరులోని యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో షహనాజ్‌కు డాక్టరేట్ ప్రధానం చేసి అవార్డు కింద రూ.52 వేలు అందజేశారు. డాక్టరేట్ షహనాజ్ ఒంగోలులో సూర్య శ్రీ దివ్య చారిటబుల్ ట్రస్టును నిర్వహిస్తున్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో తన భర్త షేక్ సర్దార్‌బాషాతో కలిసి విస్తతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆమె సేవలను గుర్తించిన యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. షహనాజ్‌కు గౌరవ డాక్టరేట్ రావడం పట్ల ఒంగోలులోని ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.